# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 84 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజీలు : 08, గురువారం 20-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




ఫర్టిలైజర్ డీలర్లు, గోడౌన్లపై తనిఖీలు చేపట్టండి



కూటి కోసం కూతుళ్ల విక్రయం.. అఫ్ఘాన్‌లో దారుణ పరిస్థితులు

## ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించండి



- ★బాల్య వివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- ★కర్నూలు, ఏఎస్ఆర్ జిల్లాలపై ప్రత్యేక దృష్టిపెడతాం
- ★డీఈవోలు, ఏపీసీలతో సమీక్షా సమావేశంలో మంత్రి లోకేశ్

ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా అధికారులు కృషిచేయాలి, ప్రభుత్వ పాఠశాలలను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. సచివాలయంలో డీఈవోలు, ఏపీసీలతో మంత్రి సమీక్షించారు. కాకినాడ జిల్లాలో అప్పర్ - మిగతా 2 లో

## మత్స్యకార, అన్నదాతల సంక్షేమమే మాకు అత్యంత ముఖ్యం



- ➤మత్స్యకారుల వలసలను నివారిస్తామన్న పవన్ కల్యాణ్
- ➤స్థానికంగానే మెరుగైన ఉపాధి, ఆర్థిక అవకాశాలను కల్పిస్తామని వెల్లడి
- ➤ప్రతి మత్స్యకార కుటుంబానికి వారి బ్యాంకు ఖాతాల్లోకి రూ. 20 వేలు జమ చేస్తున్నామన్న డిప్యూటీ సీఎం

ఆంధ్రప్రదేశ్ సుదీర్ఘ తీరప్రాంతంలో నివసిస్తున్న మత్స్యకార కుటుంబాల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ - మిగతా 2 లో

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు

# ఏపీలో పనిచేయాలి

- ▶▶ఫౌండేషన్ 45 వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం
- ▶▶హింసలేని సమాజం, ఒత్తిడి లేని మనుషులు అనే అంశాన్ని బోధిస్తున్నారన్న సీఎం
- ▶▶గ్రామాల నుంచి కొలంబియా వరకు అనిశ్చితి నెలకొంటే చర్చల ద్వారా మార్పులు తెచ్చినట్లు వెల్లడి



2లో

ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పని చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ రవిశంకర్ గురూజీ జన్మదినోత్సవంతో పాటు ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఫౌండేషన్ 45వ వార్షికోత్సవంలో పాల్గొనటం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. కేవలం ఓ

## మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్‌పై రాహుల్ గాంధీ విమర్శలు



- ★రాహుల్ గాంధీ వాడిన భాష పాకిస్థాన్, ఆ దేశానికి మద్దతిచ్చే ఉగ్రవాదుల భాషను పోలి ఉంది
- ★ఆయన వ్యాఖ్యలు ఉగ్రభాషను పోలి ఉందన్న బీజేపీ
- ★ఆయన వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని ఆరోపణ

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోంమంత్రి అమిత్ షా, ఆరెస్సెస్ సంస్థ 'దేశద్రోహులు' అని ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు - మిగతా 2 లో

# సీఎం విజయ్ సంచలన నిర్ణయం

- ▶▶అవినీతి అధికారులను పట్టిస్తే లక్ష మీదే!
- ▶▶లంచం అడిగిన అధికారుల వివరాలు ఇస్తే లక్ష రూపాయల రివార్డ్
- ▶▶తమిళనాడులో అవినీతిపై సీఎం విజయ్ సంచలన ప్రకటన
- ▶▶ఫిర్యాదుకు వీడియో ఆధారం తప్పనిసరి అని స్పష్టం చేసిన ప్రభుత్వం
- ▶▶అవినీతి నిరోధక శాఖకు పూర్తి అధికారాలు ఇస్తూ కీలక నిర్ణయం



2లో

తమిళనాడులో అవినీతిని సమూలంగా నిర్మూలించే దిశగా నూతన ముఖ్యమంత్రి విజయ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో లంచం అడిగే అధికారుల వివరాలను వీడియో ఆధారాలతో పట్టిస్తే, ఫిర్యాదు చేసిన వారికి ఏకంగా లక్ష రూపాయల రివార్డ్ అందిస్తామని ప్రకటించారు. ఈ పథకం రాష్ట్రంలో అవినీతిపై పోరాటంలో ఒక కీలక ముందడుగుగా భావిస్తున్నారు. ప్రభుత్వ అధికారి

## కేంద్రంలో బీజేపీ పతనం ఖాయం



- ➤బెంగాల్‌లో మైనారిటీలు, వీధి వ్యాపారులే బీజేపీ లక్ష్యమంటూ ఆరోపణ
- ➤తన ఇంటి కూల్చివేత నోటీసులపై స్పందించిన అభిషేక్ బెనర్జీ
- ➤ఎలాంటి బెదిరింపులకు భయపడనని, బీజేపీపై పోరాటం ఆగదని స్పష్టీకరణ
- ➤బీజేపీ 'బుల్డోజర్ సంస్కృతి'కి వ్యతిరేకంగా నిరసనలకు టీఎంసీ పిలుపు

బీజేపీపై తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి, పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమత - మిగతా 2 లో

# మండుతున్న ఎండలు

# రేవంత్ కీలక సూచనలు

- ▶▶తెలంగాణలో రోజురోజుకూ ముదురుతున్న ఎండలు
- ▶▶అన్ని ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్న సీఎం
- ▶▶వడదెబ్బకు గురైన వారికి తక్షణ వైద్యం అందించేలా వైద్య సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ఆదేశం



2లో

తెలంగాణలో రోజురోజుకూ ముదురుతున్న ఎండల తీవ్రత, వడగాడ్పులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ యంత్రాంగాన్ని, ప్రజలను అప్రమత్తం చేశారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో గరిష్ఠ

## నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు




- ❖కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించినట్లు వెల్లడి
- ❖కన్న కొడుకును స్వయంగా పోలీసులకు అప్పగించిన సందర్భం ఉందా అని ప్రశ్న
- ❖కేసీఆర్ అవినీతి సామ్రాజ్యాన్ని కూల్చింది బీజేపీయే అన్న బండి సంజయ్

నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసని, పోక్సో కేసులో తన కుమారుడిని స్వయంగా పోలీసులకు అప్పగించానని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. కన్న - మిగతా 2 లో

## తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు

పిడుగురాళ్లలో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత




- ➤తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు
- ➤ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు
- ➤రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని హెచ్చరిక

తెలుగు రాష్ట్రాల్లో భానుడు ప్రతాపం చూపిస్తున్నాడు. రెండు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో - మిగతా 2 లో

## నేను ఇజ్రాయెల్‌లో అధ్యక్ష పదవికి పోటీ చేయవచ్చు


- ●తనకు ఇజ్రాయెల్‌లో 99 శాతం ప్రజాదరణ ఉందని వెల్లడి
- ●నెతన్యాహూ చాలా మంచివారని కితాబు
- ●ఇరాన్‌తో ఒప్పందానికి తొందరలేదన్న ట్రంప్



అమెరికాలో తన అధ్యక్ష పదవీకాలం ముగిసిన అనంతరం ఇజ్రాయెల్‌లో కూడా ప్రధాని పదవికి పోటీ చేయవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సరదాగా అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనకు ఇజ్రాయెల్‌లో 99 శాతం - మిగతా 2 లో

## ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న మోదీ 'మెలోడీ' గిఫ్ట్!

- ❖ఇటలీ పర్యటనలో మోదీ
- ❖ఆ దేశ ప్రధాని మెలోనికి 'మెలోడీ' చాకెట్ల గిఫ్ట్
- ❖వీడియోను సోషల్ మీడియాలో పెట్టిన మెలోని
- ❖చాలా మంచి టోఫీలంటూ వ్యాఖ్య
- ❖ఇద్దరి పేర్లను కలిపి 'మెలోడీ' అంటున్న నెటిజన్లు



భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనిల మధ్య ఉన్న ఫ్రెండ్‌షిప్‌ను నెటిజన్లు సరదాగా 'మెలోడి' అని పిలుస్తుంటారు. దీనిపై సోషల్ మీడియాలో ఎన్నో మీమ్స్ కూడా వచ్చాయి. అయితే ఈ క్రేజ్‌ను మోదీ భలే వాడుకున్నారు. తన ఇటలీ పర్యటనలో భాగంగా మెలోనికి - మిగతా 2 లో

## మత్స్యకార, అన్నదాతల సంక్షేమమే మాకు అత్యంత ముఖ్యం

మొదటిపేజీ తరువాయి – స్పష్టం చేశారు. మత్స్యకారుల వలసలను నివారించడంతో పాటు, వారికి స్థానికంగానే మెరుగైన ఉపాధి, ఆర్థిక అవకాశాలను కల్పించడమే తమ ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యమని ఆయన ప్రకటించారు. ప్రస్తుతం రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, సంక్షోభాల కంటే కూడా అన్నదాతలు, మత్స్యకారుల సంక్షేమమే తమకు అత్యంత ప్రాధాన్యమని, గతంలో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటామని ఈ సందర్భంగా ఆయన మరోసారి హామీ ఇచ్చారు. ఇందులో భాగంగానే, మత్స్యకారుల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుతూ వరుసగా రెండో ఏడాది కూడా 'మత్స్యకార సేవలో' పథకానికి సంబంధించిన నిధులను ప్రభుత్వం విజయవంతంగా విడుదల చేసింది. ఈ పథకం కింద అర్హత సాధించిన ప్రతి మత్స్యకార కుటుంబానికి రూ. 20,000 చొప్పున ఆర్థిక సహాయాన్ని ఎక్కడా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా, అత్యంత పారదర్శకంగా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నట్లు పవన్ కల్యాణ్ వివరించారు. తీరప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా భవిష్యత్తులో వలసలను పూర్తిగా అరికట్టేలా మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోబోతున్నట్లు వెల్లడించారు.

## మండుతున్న ఎండలు.. రేవంత్ కీలక సూచనలు

మొదటిపేజీ తరువాయి – ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయన్న వాతావరణ శాఖ (ఐఎండీ) హెచ్చరికల నేపథ్యంలో సీఎం స్పందించారు. జిల్లాల్లో మారుతున్న పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, జిల్లా కలెక్టర్లకు తగిన దిశానిర్దేశం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆయన కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ ఎండల తీవ్రతను తట్టుకునేందుకు వీలుగా ప్రజల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా ఆసుపత్రుల వరకు ఓఆర్ఎస్ (ORS) ప్యాకెట్లను భారీగా అందుబాటులో ఉంచాలని సీఎం సూచించారు. వేసవి దృష్ట్యా రాష్ట్రవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని అధికారులను ఆదేశించారు. వడదెబ్బకు గురైన బాధితులను ఆసుపత్రుల్లో తక్షణమే మెరుగైన వైద్యం అందించేలా సిబ్బంది అలర్ట్‌గా ఉండాలని ఆదేశిస్తూనే, పట్టణ ప్రాంతాల్లో ప్రజల దాహార్తిని తీర్చడానికి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. తీవ్రమైన ఎండల కారణంగా ప్రజలు సాధ్యమైనంత వరకు మధ్యాహ్నం వేళల్లో ప్రయాణాలు చేయకుండా సురక్షితంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## నేను ఎలాంటి వాడినో మా కార్యకర్తలకు తెలుసు

మొదటిపేజీ తరువాయి – కొడుకును పోలీసులకు స్వయంగా అప్పగించిన సందర్భం ఏదైనా ఉందా అని ప్రశ్నించారు. విచారణకు పూర్తిస్థాయిలో సహకరించాలనే తాను కుమారుడిని అప్పగించినట్లు చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, బీజేపీలో ప్రతి ఒక్కరూ సుశిక్షితులైన కార్యకర్తలే అన్నారు. కమిట్‌మెంట్‌తో పనిచేసే పార్టీ కార్యకర్తను 'మీ చివరి కోరిక ఏమిటి' అని అడిగితే చనిపోయిన తర్వాత బీజేపీ జెండా కప్పాలని కోరుకుంటామని అన్నారు. తనను పార్టీ నుంచి బర్తరఫ్ చేయాలని ఇతర పార్టీల నాయకులు డిమాండ్ చేస్తున్నారని ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు బండి సంజయ్ స్పందిస్తూ, కేసీఆర్ పార్టీకి లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరని అన్నారు. వారు ఫామ్ హౌస్‌లో కూర్చుని ఏదైనా చెబుతారని అన్నారు. ఆయన అవినీతి సామ్రాజ్యాన్ని కూకటివేళ్లతో కూల్చిని, ఆ కుటుంబ పాలనను అంతం చేసింది తామేనని అన్నారు. అందుకే తమపై అనవ్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.

## తెలుగు రాష్ట్రాలలో భానుడి భగభగలు

మొదటిపేజీ తరువాయి – అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. అత్యధికంగా ఆంధ్రప్రదేశ్‌లోని పిడుగురాళ్లలో 47.6 డిగ్రీలు, తెలంగాణలోని నిర్మల్‌లో 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయ్యాయి. తెలంగాణలోని 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా, ఏపీలోని 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయినట్లు అధికారులు తెలిపారు. తెలంగాణలోని హన్మకొండలో 46.4, జగిత్యాలలో 46.3, ఆదిలాబాద్‌లో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏపీలో కృష్ణా జిల్లాలోని కంకిపాడు, మార్కాపురంలోని నందనమారెళ్ళ, 46.1 డిగ్రీలు, తణుకులో 46 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయినట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రానున్న నాలుగు రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

## నేను ఇజ్రాయెల్‌లో అధ్యక్ష పదవికి పోటీ చేయవచ్చు

మొదటిపేజీ తరువాయి – ప్రజాదరణ ఉందని పేర్కొన్నారు. అందుకే అక్కడ కూడా ప్రధాని పదవికి పోటీ చేయవచ్చని చమత్కరించారు. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ చాలా మంచివారని కితాబిచ్చారు. ఏం కోరుకుంటే అది చేస్తారని పేర్కొన్నారు. ఇజ్రాయెల్ నెతన్యాహూను సరిగ్గా ట్రీట్ చేయడం లేదని వాపోయారు. ఇరాన్‌తో యుద్ధం నేపథ్యంలో ఒప్పందం అంశంపై కూడా ఆయన స్పందించారు. యుద్ధంపై ఇరాన్‌తో ఒప్పందానికి వచ్చే విషయంలో ఎలాంటి తొందరపాటు లేదని స్పష్టం చేశారు. ఒప్పందం కుదరకుంటే త్వరలో ఇరాన్‌పై విరుచుకుపడతామని ట్రంప్ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే.

## మోదీ, అమిత్ షా, ఆరెస్సెస్‌పై రాహుల్ గాంధీ విమర్శలు

మొదటిపేజీ తరువాయి – చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ ప్రజలను సూచించడం తీవ్ర దుమారం రేపింది. ఆర్థిక సంక్షోభం వల్ల దేశ ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రధాని మాత్రం ఇటలీలో చాక్లెట్లు పంచుకుంటూ బిజీగా ఉన్నారని రాహుల్ గాంధీ ఎద్దేవా చేశారు. పొదుపు కోసం పిలుపునిచ్చిన ప్రధానియే వాటిని పాటించడం లేదని విమర్శించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ స్పందించింది. రాహుల్ గాంధీ వాడిన భాష పాకిస్తాన్, ఆ దేశానికి మద్దతిచ్చే ఉగ్రవాదుల భాషను పోలి ఉందని బీజేపీ మండిపడింది. ఆయన వ్యాఖ్యల వెనుక పాక్ హస్తం ఉందని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా ఆరోపించారు. అక్కడి పేర్లను చెప్తున్నట్లుగానే రాహుల్ గాంధీ మాట్లాడుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రిని అవమానించడం అతడికి అలవాటుగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ భాష పాకిస్తాన్ నాయకుల భాషలా ఉందని కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ గురించి ప్రపంచానికి తెలుసని, రాహుల్ గాంధీ నుంచి ప్రశంసలు అవసరం లేదని విమర్శించారు. దేశంలో అశాంతిని రగల్చాలని రాహుల్ గాంధీ కోరుకుంటున్నారని అన్నారు. కానీ మోదీ, అమిత్ షాలకు ప్రజలు అండగా ఉన్నారని అన్నారు. ఈ విషయాన్ని రాహుల్ గాంధీ మరిచిపోకూడదని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి అవమానమని బీజేపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ అన్నారు. ప్రధానిని అవమానించడం ద్వారా రాహుల్ గాంధీ 140 కోట్ల మంది ప్రజలను దేశద్రోహులుగా పేర్కొన్నట్లే అన్నారు. ఆయన భాష పాకిస్తాన్, ఉగ్రవాదులను పోలి ఉందని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని కూల్చివేసే పనిని కాంగ్రెస్ చేపట్టిందని సీనియర్ బీజేపీ ఎంపీ అనురాగ్ ఠాకూర్ అన్నారు. వాస్తవానికి రాహుల్ గాంధీ ఈ రోజు ఏవైతే మాట్లాడుతున్నారో, నాడు ఎమర్జెన్సీ విధించిన ఇందిరాగాంధీకి వర్తిస్తుందని వ్యాఖ్యానించారు. అవమానకరమైన భాషను ఉపయోగించడం కాంగ్రెస్ ముఖ్య నాయకులకు అలవాటుగా మారిందని విమర్శించారు. ప్రధాని మోదీని దూషించడం, ఆరెస్సెస్‌ను దూషించడం వారికి పరిపాటిగా మారిందని అనురాగ్ ఠాకూర్ మండిపడ్డారు.

## సీఎం విజయ్ సంచలన నిర్ణయం



మొదటిపేజీ తరువాయి – కనీసం వెయ్యి రూపాయల లంచం డిమాండ్ చేసినా సరే, బాధితులు ఫిర్యాదు చేయవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసింది. బాధితులు చేయాల్సిందల్లా లంచం అడుగుతున్న అధికారి వీడియోను రహస్యంగా చిత్రీకరించి, దానిని ఆధారంగా చూపిస్తూ అవినీతి నిరోధక శాఖకు (ఏసీబీ) రిపోర్ట్ చేయడమే. ఫిర్యాదులో నిజానిజాలు నిర్ధారించుకున్న తర్వాత సమాచారం అందించిన వారికి లక్ష రూపాయల బహుమతిని అందజేస్తారు. అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ఒకటిగా ఉన్నప్పటికీ తమిళనాడులో ప్రభుత్వ శాఖల్లో అవినీతిపై తరచూ ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో సీఎం విజయ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అవినీతిపై యుద్ధం ప్రకటించిన ఆయన, రాష్ట్ర ఏసీబీని పూర్తిగా ప్రక్షాళన చేసి, దానికి పూర్తి అధికారాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. విజయ్ ప్రభుత్వం ప్రతిపాదించిన ఈ పథకం గనుక పకడ్బందీగా అమలైతే, రాష్ట్ర పరిపాలనలో ఇది విప్లవాత్మక మార్పుకు నాంది పలుకుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అవినీతి రహిత పాలన కోసం ఎదురుచూస్తున్న ప్రజల నుంచి ఈ నిర్ణయానికి భారీ మద్దతు లభించే అవకాశం ఉంది.

# ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించండి

మొదటిపేజీ తరువాయి – ప్రైమరీ స్కూల్స్ లో స్టూడెంట్, టీచర్ యావరేజ్ అటెండెన్స్ తక్కువగా ఉంది. దీనిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. బేసిక్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, మధ్యాహ్న భోజనం వినియోగంలో జిల్లా వెనుకబడి ఉందన్నారు. అపార్ ఐడీ నమోదులో ఉత్తమ పనితీరు కనబరిచారని మంత్రి ప్రశంసించారు. కాకినాడ డీఈవో పి.రమేష్ స్పందిస్తూ, జిల్లాలో 3,665 మంది డ్రాపౌట్స్ ఉన్నారని, ఎన్ రోల్ కానివారు 14,840 మంది ఉన్నారని తెలిపారు. ఇప్పటివరకు అసలు ఎన్‌రోల్ కానివారిపై దృష్టిసారించామని చెప్పారు. పలు మండలాల్లో సూడెంట్స్ అటెండెన్స్ తక్కువగా ఉండటంపై తల్లిదండ్రుల్లో చైతన్యం తీసుకువస్తున్నట్లు వివరించారు. పదో తరగతి పరీక్షల్లో ఈ ఏడాది 80.47శాతం ఉత్తీర్ణత సాధించామన్నారు. 500కు పైగా మార్కులు సాధించిన వారు 2,789 మంది ఉన్నారని తెలిపారు.

### ప్రతి విద్యార్థిని ట్రాక్ చేయాలి

ప్రకాశం జిల్లాలో విద్యార్థుల డ్రాపౌట్స్ పై మంత్రి లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. వలస వెళ్లే వారిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. పాఠశాలకు సెలవుల అనంతరం విద్యార్థులు ఏ ప్రాంతానికి వెళ్లినా వారి చదువు కొనసాగేలా ట్రాక్ చేయాలని ఆదేశించారు. సీజనల్ హాస్టల్స్ ను వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో స్టూడెంట్, టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, లీప్ యాప్ లో టీచర్ అటెండెన్స్ ను ఇంటిగ్రేట్ చేయాలని సూచించారు. స్టూడెంట్, టీచర్ రేషియోపైనా దృష్టిసారించాలన్నారు. ప్రకాశం జిల్లా డీఈవో సీవీ రేణుక స్పందిస్తూ.. ఈ ఏడాది జిల్లాలో పది శాతం ఎన్ రోల్ మెంట్ పెరిగిందని చెప్పారు. పాఠశాలలకు సెలవుల అనంతరం వ్యవసాయ పనుల్లో పడి విద్యార్థుల హాజరు నమోదు తక్కువగా ఉంటోందని వివరించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశారని, పదో తరగతి టాపర్లను సన్మానించారని తెలిపారు. వచ్చే ఏడాది మరింత ఉత్తమ ఫలితాలు సాధిస్తామని చెప్పారు.

### బాల్యవివాహాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చిత్తూరు జిల్లాలో బాల్య వివాహాల పట్ల మంత్రి నారా లోకేశ్ ఆందోళన వ్యక్తం చేశారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో జీఎఫ్ఎల్ఎన్ పై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టూడెంట్స్ ఫెర్ఫార్మెన్స్ కూడా తక్కువగా ఉందని, ఓవరాల్ ఫెర్ఫార్మెన్స్ లో కూడా చిత్తూరు వెనుకబడి ఉందని, దీనిపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. చిత్తూరు డీఈవో కే.రాజేంద్రప్రసాద్ స్పందిస్తూ.. చిత్తూరుకు తమిళనాడు, బెంగళూరు దగ్గరగా ఉండటంతో డ్రాప్ అవుట్స్ ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పలుచోట్ల బాల్యవివాహాలు కూడా జరుగుతున్నాయని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృష్టికేంద్రీకరిస్తామని చెప్పారు.

ఏఎస్ఆర్ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటాం

అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రత్యేక పరిస్థితులు ఉన్నాయని, ఆ జిల్లాకు అన్ని విధాల అండగా ఉంటామని మంత్రి లోకేశ్ చెప్పారు. హైస్కూల్స్ లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉండటంపై మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో విద్యార్థుల చేరిక తక్కువగా ఉందని, దీనిపైనా దృష్టిపెట్టాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాలపై స్పందిస్తూ, అక్కడి విద్యార్థుల్లో కసి ఉందని, వారికి దిశానిర్దేశం చేస్తే అద్భుతాలు సృష్టిస్తారని అన్నారు. డీఈవో కే.రామకృష్ణారావు స్పందిస్తూ.. జిల్లాలో 3,242 మంది డ్రాపౌట్స్ ఉన్నారు. స్టూడెంట్స్ యావరేజ్ అటెండెన్స్ 79.30 శాతం ఉందని, టీచర్ల సరాసరి హాజరు 78.40 శాతంగా ఉందని వివరించారు.

### స్లిప్ టెస్ట్ అటెండెన్స్ పై దృష్టిపెట్టాలి

ఏలూరు జిల్లాలో స్లిప్ టెస్ట్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. టీచర్ అటెండెన్స్ పైనా దృష్టిసారించాలన్నారు. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో ఎందుకు వెనుకబడి ఉన్నారని మంత్రి ఆరా తీశారు. కొన్ని మండలాల్లో ఉత్తీర్ణతా శాతంపై దృష్టిపెట్టాలని ఆదేశించారు. డీఈవో ఎం.వెంకటలక్ష్మమ్మ స్పందిస్తూ.. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. టీ టైమ్ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల పనితీరు గురించి తల్లిదండ్రులకు వివరిస్తున్నట్లు చెప్పారు.

### విద్యార్థుల హాజరుపై దృష్టి కేంద్రీకరించాలి

పల్నాడు జిల్లాలో విద్యార్థుల హాజరుపై దృష్టికేంద్రీకరించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. టీచర్ అటెండెన్స్, లీప్ యాప్ డౌన్ లోడ్స్ పైనా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పల్నాడు జిల్లాలో స్కూల్ అకడమిక్ స్టార్ రేటింగ్ లో హైస్కూల్స్ ఎక్కువగా 3స్టార్ రేటింగ్ లో ఉండటం పట్ల మంత్రి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా కృషిచేయాలన్నారు. పల్నాడు డీఈవో పీవీజే రామారావు స్పందిస్తూ.. మోడల్ ప్రైమరీ స్కూల్స్ లో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, విద్యార్థుల డ్రాపౌట్స్ పై దృష్టిసారించినట్లు చెప్పారు.

### కర్నూలు జిల్లాపై ప్రత్యేక దృష్టిసారిస్తాం

కర్నూలు జిల్లా ఫలితాల పట్ల మంత్రి లోకేశ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఉత్తమ ఫలితాల సాధనకు ప్రత్యేక దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. యువగళం పాదయాత్ర సమయంలో కర్నూలు జిల్లాలో భయానక పరిస్థితులు చూశానని, కర్నూలు జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని చెప్పారు. ఇందుకు సంబంధించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజన పథకం, డ్రాపౌట్స్ పై ఎక్కువ దృష్టిపెట్టాలని అధికారులను ఆదేశించారు. గ్యారంటీడ్ ఎఫ్ఎల్ఎన్, పదో తరగతి పరీక్షా ఫలితాలు, టీచర్, స్టూడెంట్స్ అటెండెన్స్ లో జిల్లా వెనుకబడి ఉందని చెప్పారు.

### మన్యం జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం బాగుంది

పార్వతీపురం మన్యం జిల్లాలో విద్యార్థుల హాజరు శాతం బాగుందని, ఇందుకు గల కారణాలను మంత్రి లోకేశ్ ఆరా తీశారు. జిల్లాలో జీఎఫ్ఎల్ఎన్ ఇంప్రూవ్ మెంట్ కు ఇంకా అవకాశం ఉందని, దీనిపై దృష్టిసారించాలని ఆదేశించారు. పిల్లల ఆరోగ్యం పట్ల కూడా జాగ్రత్త వహించాలని సూచించారు. ముస్తాబు కార్యక్రమాన్ని ప్రశంసించారు. డీఈవో పి. బ్రహ్మాజీ రావు స్పందిస్తూ.. పదో తరగతి పరీక్షా ఫలితాల్లో జిల్లా అగ్రస్థానంలో ఉందని చెప్పారు. త్వరలో 6వేల మంది విద్యార్థులతో కోలాటం కార్యక్రమం నిర్వహణకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు.

### అకడమిక్ ఎక్స్ లెన్స్ పై దృష్టిపెట్టండి

పశ్చిమ గోదావరి జిల్లాలో అకడమిక్ ఎక్స్ లెన్స్ పై దృష్టికేంద్రీకరించాలని మంత్రి లోకేశ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇన్ ఫ్రాస్ట్రక్చర్, స్టూడెంట్-టీచర్ రేషియో బాగుందని ప్రశంసించారు. డీఈవో నారాయణ స్పందిస్తూ.. ప్రైమరీ స్కూల్స్ లో టీచర్ అటెండెన్స్ తక్కువగా ఉందని, దీనిపై దృష్టిసారిస్తామని చెప్పారు. డోర్ టూ డోర్ ప్రచారంలో లీప్ యాప్ డౌన్ లోడ్స్ పై దృషిపెడతామని తెలిపారు. తిరుపతి జిల్లాకు చెందిన ఎస్జీటీ వాణి, అనంతపురం జిల్లా డీఈవో మోహన్ కృషిని మంత్రి నారా లోకేశ్ ప్రత్యేకంగా ప్రశంసించారు.

# ఆర్ట్ ఆఫ్ లివింగ్ వంటి సంస్థలు ఏపీలో పనిచేయాలి



మొదటిపేజీ తరువాయి – ముఖ్యమంత్రిగానే ఇక్కడికి రాలేదని, ఓ భారతీయుడిగా, గురూజీ బోధనల్ని అనుసరిస్తున్న వ్యక్తిగా ఇక్కడికి వచ్చానని పేర్కొన్నారు. ఆయన కేవలం ఓ ఆధ్యాత్మికతను బోధించే ఓ గురువు మాత్రమే కాదని, శాంతిసామరస్యాలను చాటిచెప్పే ప్రపంచ మానవుడని కొనియాడారు. ప్రాచీన భారతీయ విజ్ఞానానికి ఆధునిక ప్రపంచానికి వారధిగా శ్రీరవిశంకర్ గురూజీ వ్యవహరిస్తున్నారుని అన్నారు. హింసలేని సమాజం-ఒత్తిడి లేని మనుషులు అనే అంశాన్ని సాధించాలని దశాబ్దాలుగా బోధిస్తూ మానవాళికి గొప్పసేవ చేస్తున్నారని కితాబిచ్చారు. యుద్ధాలతో శాంతికి దూరమైన సమాజాన్ని, అనిశ్చితి నుంచి బయటపడేసేలా మానవత్వం అనే అత్యుత్తమ మార్గాన్ని ఆయన ఎంచుకున్నారని కొనియాడారు. యుద్ధక్షేత్రాల నుంచి ట్రాన్స్ ఫర్మేటివ్ పవర్, డైలాగ్, ఇన్నర్ స్ట్రెంత్ అనే విధానాలను అనుసరించారని పేర్కొన్నారు. గ్రామాల నుంచి అంతర్జాతీయ స్థాయి సంస్థల వరకూ, అనిశ్చితి నెలకొన్న కొలంబియా ప్రాంతాల వరకూ చర్చలు అనే శాంతి మార్గం ద్వారా మార్పులు తెచ్చారని గుర్తు చేశారు. సామాన్య ప్రజలతో పాటు అంతర్జాతీయ సంస్థల విశ్వాసాన్ని గెలుచుకున్న ఆధ్యాత్మికవేత్త శ్రీ రవిశంకర్ గురూజీ అన్నారు. 45 ఏళ్లక్రితం హ్యాపీ హ్యూమన్ బీయింగ్, స్ట్రెస్ ఫ్రీ సొసైటీ బెటర్ వరల్డ్ అనే విజన్‌తో ఆర్ట్ ఆఫ్ లివింగ్ కోట్లాది మందికి ప్రేరణగా నిలిచిందని ముఖ్యమంత్రి అన్నారు. సురక్షిత తాగునీరు, రివర్ రిజునవేషన్, మహిళా స్వయం సమృద్ధి, విలువలతో కూడిన విద్య లాంటి రంగాల్లో ప్రజలకు సేవలందిస్తున్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ ను ఆయన అభినందించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ లాంటి టెక్నాలజీలు రోజువారీ జీవితంలో చాలా ప్రభావాన్ని చూపిస్తున్నాయని వెల్లడించారు. భౌగోళిక రాజకీయ పరిస్థితులు ప్రపంచ దేశాలను ప్రభావితం చేస్తున్నాయని, సామాన్య ప్రజల జీవితాలు కూడా తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతోందని అన్నారు. గ్యాస్, ఇంధనం లాంటి వనరుల మార్కెట్ లభ్యత ప్రజలను ఒత్తిడికి గురి చేస్తోందని తెలిపారు. ఈ సమయంలో ఒత్తిడిని ఎదుర్కొని సమర్థంగా జీవించాల్సిన అవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలోనే ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంటి సంస్థలు మానవాళికి అత్యుత్తమ సేవలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ లాంటి సమర్థవంతమైన నేత దేశానికి నేతృత్వం వహిస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా భారత్ అగ్రగామిగా మారుతుందని జోస్యం చెప్పారు. వేల ఏళ్ల క్రితం వరకూ మానవాళిని నడిపించిన నేల ఇది. ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపించిన దేశం మనదని పేర్కొన్నారు. ఆధునిక జీవనంలో శాంతిని సాధించేలా శ్రీ రవిశంకర్ గురూజీ తన బోధనలతో ప్రభావితం చేశారని, సంస్కృతితో మిళితమైన ఆధునికత, విలువలతో కూడిన జీవనం లాంటి ఎన్నో అంశాల ద్వారా తన బోధనల్ని సాగిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో మేం కూడా ప్రజాప్రతినిధులు, అధికారులకు కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ ద్వారా తరగతులు నిర్వహించామని గుర్తు చేశారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి వెలసిన నేల నుంచి తాను వచ్చానని, ప్రపంచంలో ఉండే హిందువులంతా ఒక్కసారైన తిరుపతి శ్రీవారిని దర్శించుకోవాలని అనుకుంటారని అన్నారు. శ్రీశైలం, ఆహోబిలం, అన్నవరం, సింహాచలం లాంటి అధ్యాత్మిక క్షేత్రాలు నిండిన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అన్నారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను రాష్ట్రంలో నిర్మిస్తున్నామని, పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. అభివృద్ధి అంటే కేవలం ఆర్థిక ప్రగతి, టెక్నాలజీ మాత్రమే కాదని, ప్రజల జీవన ప్రమాణాలు మార్చటమేనేది తన భావన అన్నారు. ప్రతీ పౌరుడూ శాంతి సౌఖ్యాలు, ఆనందంగా జీవించాలన్నదే తన అభిప్రాయమని పేర్కొన్నారు. ఏపీ సమీకృత అభివృద్ధి సాధించాలన్నదే తన లక్ష్యం కూడా అన్నారు. ఏపీలోని ప్రతీ పౌరుడికీ అత్యుత్తమ జీవన ప్రమాణాలు కల్పించేలా సంకల్పం తీసుకున్నామని చంద్రబాబునాయుడు అన్నారు. అందుకే పీ4 లాంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ కూడా అమలు చేశామని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఏపీని తయారు చేయటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. సాంకేతికత సాయంతో ఏపీని గ్లోబల్ ఎకానమీలో ఓ కీలకమైన రాష్ట్రంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. అదే సమయంలో ఎలాంటి ఒత్తిడిలేని సమాజాన్ని కూడా తీసుకురావాలని పేర్కొన్నారు. అమరావతిని అంతర్జాతీయ స్థాయి నగరంగా తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఇంత అభివృద్ధి సాధిస్తున్నప్పటికీ ప్రజల్లో శాంతి సౌఖ్యాలు రావాలంటే ఆధ్యాత్మికత అవసరమని పేర్కొన్నారు. దీనికి ఆర్ట్ ఆఫ్ లివింగ్ లాంటి సంస్థలు ఏపీలో పనిచేయాలని కోరారు.

### గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ ఆశీస్సులు పొందిన ఎంపీ సానా సతీష్ బాబు

బెంగళూరులో నిర్వహించిన ఆర్ట్ ఆఫ్ లివింగ్ వార్షికోత్సవ కార్యక్రమంలో ఆధ్యాత్మిక వేత్త, ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్ ఆశీస్సులను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పొందారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు గురుదేవ్ శ్రీ శ్రీ రవిశంకర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం గురుదేవ్‌కు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు మాట్లాడుతూ, గురుదేవ్ ఆశీస్సులు పొందడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆధ్యాత్మికత మనిషిలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడమే కాకుండా, సమాజసేవలో మరింత బాధ్యతతో పనిచేయడానికి ప్రేరణనిస్తుందని పేర్కొన్నారు.

# ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న మోదీ 'మెలోడీ' గిఫ్ట్!

మొదటిపేజీ తరువాయి – సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చి అందరినీ నవ్వించారు.

### స్వీట్ గిఫ్ట్

ఐదు దేశాల పర్యటనలో భాగంగా రోమ్ చేరుకున్నారు మోదీ. ఈ సందర్భంగా మెలోనిని కలిసిన ఆయన.. భారత్‌లో ఎంతో పాప్యులర్ అయిన 'పార్లే మెలోడీ' చాక్లెట్ ప్యాకెట్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇద్దరు నేతల పేర్లను కలిపి ఇంటర్నెట్‌లో నడుస్తున్న ట్రెండ్‌ను దృష్టిలో పెట్టుకుని మోదీ ఈ సరదా గిఫ్ట్ ప్లాన్ చేశారు.

### వీడియో వైరల్

ఈ చాక్లెట్ ప్యాకెట్‌ను అందుకున్న మెలోని.. ప్రధాని మోదీతో కలిసి దిగిన ఒక చిన్న వీడియోను తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. 'బహుమతికి చాలా థాంక్స్' అని ఆమె రాశారు. వీడియోలో మెలోని మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ నాకోసం చాలా మంచి టోఫీలు తెచ్చారు' అనగానే, పక్కనే ఉన్న మోదీ నవ్వుతూ 'మెలోడీ' అని అన్నారు. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. గంట వ్యవధిలో లక్షకు పైగా లైక్స్, దాదాపు 9,000 కామెంట్స్, 25 వేలకు పైగా షేర్స్ వచ్చాయి.

### కార్ డిప్లొమసీ

రోమ్ చేరుకున్న మోదీకి మెలోనీ ఘన స్వాగతం పలికారు. ఇద్దరూ కలిసి కార్‌లో ప్రయాణిస్తూ నగర వీధుల్లో సందడి చేశారు. తర్వాత రాత్రి పూట రోమ్‌లోని ప్రసిద్ధ చరిత్రాత్మక కట్టడం కొలోసియంను సందర్శించారు. అక్కడ కాసేపు నడుస్తూ ఇరు దేశాల మధ్య మైత్రిని మరింత బలోపేతం చేయడంపై సుదీర్ఘంగా చర్చించుకున్నారు.


### బహుమతిగా కాశీ చిత్రం

ఈ పర్యటనలో మోదీని ఇటలీకి చెందిన ప్రముఖ చిత్రకారుడు జాంపాలో టొమాసెట్టి కలిశారు. ఆయన స్వయంగా గీసిన వారణాసి (కాశీ) పెయింటింగ్‌ను మోదీకి బహుమతిగా ఇచ్చారు. టొమాసెట్టికి భారతీయ సంస్కృతిపై ఉన్న ఇష్టాన్ని మోదీ 'ఎక్స్' వేదికగా అభినందించారు. రోమ్ నగరంలో కాశీ దృశ్యాలను చూడటం ఆనందంగా ఉందంటూ రాసుకొచ్చారు.

# కేంద్రంలో బీజేపీ పతనం ఖాయం

మొదటిపేజీ తరువాయి – బెనర్జీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ త్వరలోనే కేంద్రంలో అధికారం కోల్పోవడం ఖాయమని ఆమె జోస్యం చెప్పారు. మంగళవారం తన నివాసంలో టీఎంసీ ఎమ్మెల్యేలతో జరిగిన సమావేశంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. పశ్చిమ బెంగాల్‌లో కొత్తగా ఏర్పడిన సువేందు అధికారి నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం మైనారిటీలు, వీధి వ్యాపారులను లక్ష్యంగా చేసుకుంటోందని మమత ఆరోపించారు. "మైనారిటీలపై దాడులు జరుగుతున్నాయి. వీధి వ్యాపారుల దుకాణాలను బుల్డోజర్లతో కూల్చివేస్తున్నారు. బీజేపీ ప్రభుత్వం మన రాజ్యాంగ విలువలను కాలరాస్తోంది" అని ఆమె విమర్శించారు. ఇదే సమావేశంలో పాల్గొన్న టీఎంసీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ అభిషేక్ బెనర్జీ కూడా బీజేపీకి సవాల్ విసిరారు. తన ఇంటిలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలంటూ కోల్‌కతా మున్సిపల్ కార్పొరేషన్ ఇచ్చిన నోటీసులపై ఆయన ఘాటుగా స్పందించారు. "వారు నా ఇల్లు కూల్చినా సరే.. ఇలాంటి బెదిరింపులకు నేను తలొగ్గేది లేదు. ఏదేమైనా బీజేపీపై నా పోరాటం కొనసాగుతుంది" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ నోటీసులు జారీ చేసిన కేఎంసీ ఇప్పటికీ టీఎంసీ నియంత్రణలోనే ఉండటం గమనార్హం. ఈ సందర్భంగా సీఎం సువేందు అధికారిపై అభిషేక్ పరోక్షంగా విమర్శలు చేశారు. "కెమెరా ముందు డబ్బులు తీసుకుంటూ పట్టుబడిన వ్యక్తి ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యారు" అని 2014 నాటి నారద స్టింగ్ ఆపరేషన్‌ను ప్రస్తావిస్తూ ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం సృష్టిస్తున్న 'బుల్డోజర్ సంస్కృతి'కి వ్యతిరేకంగా మే 21 నుంచి కోల్‌కతాలో భారీ నిరసనలు చేపట్టాలని టీఎంసీ నిర్ణయించింది.

## రోమ్‌లో ప్రధాని మోదీ.. మరోసారి 'మెలోడీ' సెల్ఫీ వైరల్!



ప్రధాని నరేంద్ర మోదీ తన ఐదు దేశాల పర్యటనలో చివరి అంకానికి చేరుకున్నారు. నిన్న ఆయన ఇటలీ రాజధాని రోమ్‌లో అడుగుపెట్టగా, ఆ దేశ ప్రధాని జార్జియా మెలోనీ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ప్రధాని మోదీతో తన స్నేహాన్ని చాటుతూ, "రోమ్‌కు స్వాగతం మిత్రమా!" అంటూ మెలోనీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ చేశారు. ఇటలీ, భారత జెండాల ఎమోజీలను కూడా జతచేశారు. ఈ పోస్ట్‌తో పాటు రోమ్‌లోని చారిత్రక కొలోసియం ముందు ప్రధాని మోదీతో కలిసి దిగిన సెల్ఫీని కూడా ఆమె పంచుకున్నారు. దాంతో ఈ సెల్ఫీ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. లక్షలాది వ్యూస్, వేలాది కామెంట్లతో ఇరు దేశాల నేతల మధ్య స్నేహబంధంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రధాని మోదీ, జార్జియా మెలోనీల స్నేహం గురించి సోషల్ మీడియాలో "చవీవశ్రీశీఎఱ" (మెలోడీ) అనే హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవ్వడం కొత్తేమీ కాదు. గతంలో పలు సందర్భాల్లో వారిద్దరూ పంచుకున్న ఫొటోలు, వీడియోలు సంచలనం సృష్టించాయి. 2024 జూన్‌లో జరిగిన జీ7 సదస్సు సందర్భంగా "హలో ఫ్రమ్ ది మెలోడీ టీమ్" అంటూ మోదీతో కలిసి మెలోనీ చేసిన వీడియో అప్పట్లో బాగా వైరల్ అయింది. దీనికి ప్రధాని మోదీ "భారత్-ఇటలీ స్నేహం వర్ధిల్లాలి!" అని బదులిచ్చారు. అంతకుముందు 2023లో దుబాయ్‌లో జరిగిన కాప్28 వాతావరణ సదస్సులో ఇద్దరూ కలిసి దిగిన సెల్ఫీని "కాప్28లో మంచి స్నేహితులు. చమెలోడీ" అనే క్యాప్షన్‌తో మెలోనీ పంచుకున్నారు. ప్రతీ సమావేశంలోనూ ఇలాంటి ఆత్మీయ ఫొటోలు వారి మధ్య ఉన్న బలమైన స్నేహాన్ని, రెండు దేశాల మధ్య పెరుగుతున్న సత్సంబంధాలను సూచిస్తున్నాయి.

# జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు సంద ర్భంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్న దానం చేసిన.జూనియర్ ఎన్టీఆర్ అభి మానులు



**పత్తికొండ మే 20 (అఖండ భూమి న్యూస్):** జూనియర్ ఎన్టీఆర్ 43 వ జన్మదిన సందర్భంగా బుధవారం పట్టణములో జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యం లో వేడుకలు ఘనంగా నిర్వహించారు ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ తాలూ కా అధ్యక్షుడు బిటి.పవన్ కుమార్ ఆ ధ్వర్యంలో ఆర్టీడీఎస్ వృద్ధాశ్రమం నం దు కేక్ కట్ చేసి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ సంద ర్భంగా బిటి పవన్ కుమార్ మాట్లాడు తూ జూనియర్ ఎన్టీఆర్ తెలుగు ఇండ స్ట్రీలో నంబర్ వన్ స్థానాన్ని అధిరోహిం చాలని కోరారు జూనియర్ ఎన్టీఆర్ హీ రోగా అగ్రస్థానంలో ఉన్న అభిమానుల పట్లఎంతో ఆప్యాయత అనురాగాలతో ఉంటారన్నారు త్వరలో రాబోయే తదు పరి చిత్రం డ్రాగన్ అఖండ విజయం సా ధించాలని కోరారు నిరాడంబరుడు,ని గర్వి,నిబద్ధతకల వ్యక్తి అని వారు కొని యాడారు ఆయన,ఇలాంటి పుట్టినరో జు వేడుకలు ఎన్నో, జరుపుకోవాలని ఆయుష్ ఆరోగ్యాలతో కలకాలం జీవిం చాలన్నారు ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు ,చక్రి బివిఎస్,వినయ్ గౌ డ్,బళ్లారి వినయ్,రాతన రాజు,చక్రాల కార్తీక్,మహేంద్ర,చరణ్,వినోద్,మధు, ప్ర వీణ్, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

నాతవరం ఎంపీడీఓ ఎంఎస్ శ్రీనివాస్



**నాతవరం మే 20 (అఖండ భూమి న్యూస్):** పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో ముందుకు రావాలని నాతవరం ఎంపీడీఓ ఎంఎస్ శ్రీనివాస్ కోరారు. మండలంలోని ఎం.బెన్నవరం పంచాయతీలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛపథం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టి పరిసరాలను శుభ్రపరిచారు. గ్రామ వీధులు, కాలువలు, చెత్త పేరుకుపోయిన ప్రాంతాలను పరిశుభ్రం చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి బుధవారం స్వచ్ఛపథం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రత పెంపొందించడం, పర్యావరణాన్ని కాపాడటం, ప్రజల్లో ఆరోగ్య చైతన్యం కలిగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని చెప్పారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని, ప్రతి ఇంటి వద్ద తడి, పొడి చెత్తను వేర్వేరుగా నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని సంపద తయారీ కేంద్రాన్ని ఎంపీడీఓ పరిశీలించారు. అక్కడ జరుగుతున్న చెత్త వర్గీకరణ, వ్యర్థాల నిర్వహణ విధానంపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ఉంటే ప్రజలు ఆరోగ్యంగా జీవించగలరని, వ్యాధులు కూడా తగ్గుముఖం పడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓలు కే. మూర్తిబాబు, కూర్మారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దేవదత్తు, హౌసింగ్ ఏఈ జోగారావు, పంచాయతీ కార్యదర్శి ఎ. కృపారావు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్లో పురోగతి సా ధించాలి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.విజయ



**పత్తికొండ మే 20 (అఖండ భూమి న్యూస్):** మహిళా శిశు సంక్షేమశాఖ పనితీరు లో జిల్లాను అగ్రస్థానంలో ఉంచాలని మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరె క్టర్ పి.విజయ,ఐసిడిఎస్.సిడిపిఓ లను ఆదేశించారు బుధవారం స్థానిక కలెక్టరే ట్ లోని తమ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో పబ్లిక్ పాజిటివ్ ప ర్సెప్షన్,కేపిఐ ఇండికేటర్స్,ఇతర అన్ని రి పోర్టర్లలో జిల్లాను అగ్రస్థానంలో ఉంచా లని లేనిపక్షంలో చర్యలు తప్పవని సిడి పిఒల.ను హెచ్చరించారు.ఏరోజు నిర్వ హించాల్సిన పనిని ఆరోజే పూర్తి చేయా లన్నారు.ఐసిడిఎస్ పనిలో సగం రిపో ర్టులు అయితే సగంపని ఫీల్డ్ వర్క్ ఉం టుందనే విషయం మర్చి పోకూడదన్నా రు.స్వయంగా సీఎం రివ్యూ చేస్తున్న ప బ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ రిపోర్టులో 90 శాతం పాజిటివిటీ తీసుకురావాలని కో రారు.ఈ సమావేశంలో జిల్లాలోని సిడి పిఓలు,ప్రాజెక్టు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నం ఆసుపత్రిలో రక్త నిల్వల పెంపునకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ



**మే 20 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పడిన తీవ్ర రక్త నిల్వల కొరతను అధిగమించేందుకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తక్షణ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆసుపత్రిలో కేవలం 20 బ్లడ్ ప్యాకెట్లు మాత్రమే అందుబాటులో ఉండటంతో, బుధవారం ఆర్డీవో కార్యాలయంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆయన అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మే, జూన్ నెలల్లో తక్షణమే 200 నుంచి 250 బ్యాగుల రక్తాన్ని సేకరించాలని స్పీకర్ లక్ష్యంగా నిర్దేశించారు. నియోజకవర్గంలోని 101 పంచాయతీల నుంచి గ్రామానికి కనీసం ఒక్కరి చొప్పున, అలాగే వాకర్స్ క్లబ్, సిటీ క్లబ్ సభ్యులు, ఉద్యోగ సంఘాలు, పట్టణ ప్రజల భాగస్వామ్యంతో రక్తాన్ని సేకరిస్తామని వెల్లడించారు. జూలైలో కళాశాలలు తిరిగి ప్రారంభమయ్యాక మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి మరో 500 నుంచి 600 బ్యాగుల రక్తాన్ని సేకరించి నిల్వలను పెంచేలా ఆయన కార్యాచరణ సిద్ధం చేశారు. ?రక్తాన్ని కృత్రిమంగా ఉత్పత్తి చేయలేమని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొస్తేనే ఆపదలో ఉన్న ప్రాణాలను నిలబెట్టగలమని స్పీకర్ ఉద్ఘాటించారు. ఈ సున్నితమైన అంశంపై కేవలం విమర్శలు చేయడం మాని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సహకరించాలని కోరారు. ప్రాణదానం కంటే గొప్ప దానం మరొకటి లేదని, వైద్య సేవలకు సంబంధించిన ఈ సమస్యను ఎవరూ రాజకీయం చేయవద్దని స్పష్టం చేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి పౌరుడితో పాటు, పత్రికా ప్రతినిధులు సైతం ముందుకొచ్చి రక్తదానం చేయాలని అయ్యన్నపాత్రుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఎంపీడీవో, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు తాతయ్య బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, వాకర్స్ క్లబ్, సిటీ క్లబ్, ఎన్జీవోఎస్, వైద్యాధికారులు సూపరింటెండెంట్ సుధా శారద, డాక్టర్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికులకు స్నాక్స్, శీతల పానీయాలు పంపిణీ చేసిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



**మే 20 (అఖండ భూమి న్యూస్):** నెల2026.ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలంలోని దర్భ గూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో పాల్గొంటున్న కార్మికులకు పోలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు బుధవారం నాడు స్నాక్స్ మరియు శీతల పానీయాలను పంపిణీ చేశారు. మండుతున్న ఎండల్లో కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు కొంత ఉపశమనం కలిగించాలని ఉద్దేశంతో ఎమ్మెల్యే తన సొంత ఖర్చులతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే పని ప్రదేశానికి స్వయంగా వెళ్లి అక్కడ జరుగుతున్న పనులను వివరాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అధికారుల పనితీరు, కార్మికులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.ప్రభుత్వం విడుదల చేస్తున్న నిధులను పారదర్శకంగా వినియోగిస్తూ అవినీతికి ఎలాంటి తావు లేకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. అలాగే ఉపాధి హామీ కార్మికులు పనిచేసిన పనికి అనుగుణంగా వేతనాలు వారి ఖాతాల్లో సమయానికి జమ అయ్యేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ జాన్ వెస్లీ ఫీల్డ్ అసిస్టెంట్ చల్లారావు కోటమి నాయకులు తమ్మన సాంబశివరావు, సొసైటీ చైర్మన్ అక్కిశెట్టి విజయ్ ప్రసాద్ సొసైటీ డైరెక్టర్ సింగలూరి రామారావు పైడిమాల కృష్ణ వరుస దుర్గారావు చిలక వెంకటేశ్వరరావు తణుకు శ్రీను గుర్రం కాంతారావు బొర్రా సురేష్ యారమల బాబురావు కొప్పుల నాగయ్య తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ పెట్రో డ్రామలు అట్టర్ ఫ్లాప్ షోలు

ఏపీలో పెట్రోల్ బాదుడుకు జగన్ రెడ్డే బ్రాండ్ అంబాసిడర్ ..

నాడు చేసిన పాపాలకు సమాధానం చెప్పాలి.. !

జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ బాలాజి

**చిలకలూరిపేట మే 20 (అఖండ భూమి న్యూస్):** ఏదో విధంగా ప్రజల్లో అలజడి సృష్టించి లబ్దిపొందటానికి వైసీపీ చేస్తున్న వీధి నాటకాలు ...ప్రజల మన్ననలు పొందలేవని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంట్యాల బాలాజి విమర్శించారు. బుధవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ అసలు అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు పెరగడం వల్ల, కేంద్ర ప్రభుత్వం రేట్లు పెంచితే.. ఆ కేంద్రం వైపు కన్నెత్తి కూడా చూడకుండా, ఒక్క మాట కూడా అనకుండా కేవలం కూటమి ప్రభుత్వంపై విమర్శలకు వీరి అగాహన రాహిత్యానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. అన్ని విషయాలు తెలిసిన ప్రజలు వైసీపీ డ్రామాలకు దూరంగా ఉన్నారని, అన్ని చోట్లు వైసీపీ వీధి నాటకాలు అందుకే అట్టర్ ఫ్లాప్‌గా నిలచాయని వెల్లడించారు.

**ఏపీలో పెట్రోల్ బాదుడుకు జగన్ రెడ్డే బ్రాండ్ అంబాసిడర్...**




నాడు తాము చేసిన పాపాలను దాచేసి, ఇప్పుడు అధికారంలో లేము కాబట్టి ఏదో ఒక డ్రామా ఆడాలనే తాపత్రయం తప్ప వైసీపీ నిరసనల్లో అణాపైసా పస లేదని బాలాజి పేర్కొన్నారు. ప్రజల సమస్యల కోసం నిర్మాణాత్మకంగా పోరాడటం చేతకాక, ఇలాంటి సిల్లీ ట్రిక్కులతో వీధి నాటకాలు వేస్తూ కాలక్షేపం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే పెట్రోల్, డీజిల్ ధరలు ఆంధ్రప్రదేశ్‌లో అత్యధికంగా ఉండటానికి అసలు సిసలైన బ్రాండ్ అంబాసిడర్ ఎవరో కాదని .. సాక్షాత్తూ వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గుర్తు చేశారు. 2019లో ముఖ్యమంత్రి పీఠం ఎక్కి ఎక్కడంతోనే రోడ్ సెస్ అంటూ ముద్దుగా పేరు పెట్టి, లీటరుకు రెండు రూపాయల వడ్డనతో జనం జేబులకు చిల్లు పెట్టారని, . ఆ తర్వాత ఆ రేట్లను తగ్గించే ప్రయత్నమే చేయకుండా, ఉన్నవన్నీ ఊడ్చేసి, అప్పుల కుప్పలు చేసి గద్దె దిగారని వెల్లడించారు. నాడు జగన్ రెడ్డి వేసిన ఆ రోడ్ సెస్ బాదుడు వల్లనే నేటికీ ఏపీలో ఇంధన ధరలు దేశంలోనే టాప్‌లో దూసుకుపోతున్నాయని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు పెంచిన పన్నుల భారాన్ని, చేసిన అప్పులను ప్రజలు అంత తేలికగా మర్చిపోయారని వైసీపీ నేతలు భ్రమిస్తున్నారని, నాడు తాము చేసిన పాపాలను దాచేసి, ఇప్పుడు అధికారంలో లేము కాబట్టి ఏదో ఒక డ్రామా ఆడాలనే తాపత్రయ పడుతున్నారని వెల్లడించారు. ముందుగా తాము చేసిన తప్పులకు ప్రజలకు క్షమాపణ చెప్పాలని బాలాజి డిమాండ్ చేశారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ఉండి ప్రజలకు మేలు జరిగే విషయాల గురించి ఆలోచించాలని సూచించారు.

# అధిక మొత్తంలో యూరియా విక్రయాలపై తనిఖీలు నిబంధనలు ఉల్లంఘించిన డీలర్ లైసెన్స్ సస్పెన్షన్




**మే 20 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం కుక్కునూరు మండలంలో ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ హబీబ్ భాషా, కేఆర్ పురం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ పిజి. బుజ్జి బాబు కుక్కునూరు మండల వ్యవసాయ అధికారి శ్రీ ఆర్ బాలాజీ సంయుక్తంగా పెదరాయుడు గూడెం గ్రామంలోని వీ/o రమేష్ పెటిలైజర్స్ ఢ పెస్టిసైడ్స్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కమీషనర్ గారి ఆదేశాల మేరకు 2025 మరియు 2026 సంవత్సరాల ఏప్రిల్ నెలలో నమోదైన యూరియా విక్రయాల వ్యత్యాచాలను పరిశీలిస్తూ, ఏలూరు జిల్లాలోని 50 మంది ఎరువుల డీలర్ల వద్ద ప్రత్యేకతనిఖీలు నిర్వహించబడుతున్నాయి. ఈ క్రమంలో రమేష్ పెటిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ దుకాణం రికార్డులను పరిశీలించగా, గత సంవత్సరం ఏప్రిల్ నెలలో 60 ఏరియా బస్తాలు మాత్రమే విక్రయించగా ఈ సంవత్సరం అదే నెలలో1,552 బస్తాల విక్రయాలు ఈ-పాస్. విచారణలో భాగంగా గత మార్చి నెలలో జరిగిన కొన్ని విక్రయాలను ఏప్రిల్ నెలలో ఈ.పాస్ యంత్రంలో నమోదు చేయడం వల్ల విక్రయాల సంఖ్య అధికంగా నమోదు అయినట్లు తేలింది. అదేవిధంగా ఏప్రిల్ నెలలో విక్రయించిన 580 యూరియా బస్తాలను స్థానిక, రైతులైన అబ్బులు సోదరి సంతోష్ రెడ్డి నరుకుల్లా నరసింహారావు మరియు రమణారెడ్డి తదుపరి పంట సీజన్ అవసరాల కోసం కొనుగోలు చేసి నిల్వ ఉంచినట్లు వారి నివాసాల వద్ద నిర్వహించిన తనిఖీల ద్వారా నిర్ధారించారు. అధిక పరిమాణంలో యూరియా విక్రయించిన అంశంపై వీ/o రమేష్ ఫెర్టిలైజర్స్ ఢ అండ్ పెస్టిసైడ్స్ యాజమాన్యానికి సంజాయిసి నోటీసులు జారీ చేయడంతో పాటు, ఎరువులు నియంత్రణ ఉత్తర్వులు (ఖీజూ), 1985 నిబంధనలను ఉల్లంఘించినందుకు వారి లైసెన్సును సస్పెండ్ చేసినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు తమ వాస్తవ అవసరాలకు అనుగుణంగా మాత్రమే ఎరువులను కొనుగోలు చేయాలని, అవసరమైన సీజన్లోనే ఎరువులను వినియోగించాలని సూచించారు. ముందస్తుగా అధిక పరిమాణంలో ఎరువులను నిల్వ చేసుకోవడం వల్ల అవసరమైన సమయంలో ఇతర రైతులకు ఎరువుల కొరత ఏర్పడే అవకాశం ఉందని హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా యూరియా లేదా డిఏపి ఎరువులను అనవసరంగా నిలవంచినట్లు గుర్తించిన రైతులపై సంబంధిత నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోబడతాయని స్పష్టం చేశారు. ప్రభుత్వం యూరియా మరియు డిఏపి ఎరువుల విక్రయాలపై ప్రత్యేక నిఘ న సాగిస్తున్నందున జిల్లాలోని అన్ని ఎరువుల డీలర్లు ఎరువులు నియంత్రణ ఉత్తర్వులు1985 ప్రకారం మాత్రమే ఎరువులను విక్రయించాలని సూచించారు.

# కరివేములలో ఉపాధి పనులు వెంటనే చేపట్టాలి...

ఫేస్ యాప్ ను రద్దు చేయాలి పాత పద్ధతిలోనే పని కొనసాగించాలి...

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి వీరశేఖర్

మండల వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం సచివాలయం ముందు నిరసన



**దేవనకొండ మే 20 (అఖండ భూమి న్యూస్):** రాజకీయ కారణాలతో మండలంలోని వివిధ గ్రామాలలో ఉపాధి పనులు నిలిపీ వేయడం పట్ల ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు ఎంపీడీవో కార్యాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూలీలు బైఠాయించారు... ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు బీ. వీర శేఖర్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పనులు కల్పించాలని కరివేములలో వెంటనే పనులు మొదలుపెట్టాలని అదేవిధంగా ఉపాధి ఉసురు తీసే ఫేస్ యాప్ ను రద్దు చేయాలని రెండు పూటల పని పేరుతో కూలీలను వేధించరాదని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉపాధి పరిరక్షణ, పనులు కల్పన, ఫేస్ యాప్ రద్దు, పాత పద్ధతిలోనే ఉపాధి పని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయింపు మండలంలోని తెర్నేకల్,కోటకొండ, కుంకనూరు, దేవనకొండ సచివాలయం ముందు వ్యవసాయ కార్మిక సంఘం కార్యకర్తలు కూలీలతో కలిసి ధర్నాలకు దిగారు ఈ సందర్భంగా వీరశేఖర్ వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మహబూబ్ బాషా కార్యదర్శి వీరేంద్ర నాయుడు సిఐటియు మండల కార్యదర్శి అశోక్ , యూసుఫ్ భాష, డివైఎఫ్ఐ నాయకులు అనిలు లు ఆయా గ్రామాల లో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత భారత్ గ్రామీణ ఉపాధి హామీ కార్యక్రమం ( విబి-రాంబి) తో గ్రామీణ ప్రాంతాల్లో నీరుద్యోగం మరింతగా పెరిగిపోతుందనీ ఉపాధికి ఇది ఉరితాళ్ళు మోసపూరిత కుట్రఅని , కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బలోపేతం చేయాల్సింది పోయి, గ్రామీణ కార్మికులను కార్పొరేట్ శక్తులకు చౌక శ్రమగా మార్చడానికి పద్ధతి ప్రకారం దీన్ని బలహీనపరుస్తుంది, వి బి జి రాంజీ అనేది పని హక్కులను కాలరాసే ఒక ప్రమాదకరమైన స్కీమ్ అని. ఇది ఉపాధి కల్పించే చట్టం కాదన్నారు నిరుద్యోగం ,వలసలు పెంచే గ్యారెంటీ ఇచ్చే పథకమన్నారు పేరుకి 125 రోజుల పని దినాలు కల్పిస్తున్నాం అంటూ 60 రోజులు వ్యవసాయ సీజన్లో నిషేధించారనీ పేర్కొన్నారు దీనివలన పని దినాలు తగ్గుతాయని, కొత్త చట్టం ప్రకారం 60 శాతం నిధులు కేంద్రము,రాష్ట్రాలు 40 శాతం నిధులు భరించాలని కొత్త చట్టం చెబుతుందనీ, ఇప్పటికే కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు చేతులెత్తేశాయని పేర్కొన్నారు దీనివల్ల భారీగా పెండింగ్ వేతనాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు రోజుకు రెండుసార్లు డిజిటల్ హాజరు పని ప్రదేశాల్లో కార్మికుల ఫోటోలను తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని నిర్బంధ విధానాలు ఆచరణ సాధ్యం కాదని, ఉపాధి హామీ రక్షణకు పని ప్రదేశాలు నిరసన తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు ఇచ్చే 300 కు 100 అడ్డంకులు సృష్టించి ఉపాధి నుండి మనల్ని దూరం చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు చేస్తున్నాయని, పేర్కొన్నారు ఫేస్ యాప్ రెండు పూటల పనినీ రద్దు చేయాలి.పెండింగ్ వేతనాలు ప్లే సిప్స్ పనిముట్ల ప్రమాదంలో చనిపోతే 25 లక్షలు నష్టపరిహారం ఇవ్వాలని. కార్మికులకు పనిముట్లు ఇవ్వాలని మంచినీళ్లు టెంటు సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజారి, కె.పి రాముడు, సుధాకర్ ,రవీంద్ర, నాగరాజు,రాముడు, బాలాజీ, చంద్ర శేఖర్,తలారి హన్మయ్య,,వెంకటేష్,రాజన్న, కోటకొండ సుంకన్న, సుభాన్ కౌలుట్లయ్య, రాజు, మహేంద్ర, నాగేంద్ర, దస్తగిరి ఆయా గ్రామాల్లో కూలీలు పాల్గొన్నారు

# నర్సీపట్నంలో 'తృప్తి క్యాంటీన్' ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు


– మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం



నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'తృప్తి క్యాంటీన్'ను బుధవారం రాష్ట్ర శాసనసభాపతి శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు , ఆయన సతీమణి పద్మావతి గారు లాంఛనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం క్యాంటీన్ పరిసరాలను వారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్పీకర్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా వినూత్న ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,000 మంది డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించేలా 750 తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, మహిళలు కేవలం గృహిణులుగానే కాకుండా వ్యాపారవేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. మెప్మా ఆధ్వర్యంలో నర్సీపట్నం పురపాలక సంఘంలో ఏర్పాటైన ఈ ఫుడ్ కోర్ట్ కు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు రూ. 13.75 లక్షల ఆర్థిక సాయం అందించిందని స్పీకర్ వివరించారు. అనకాపల్లి జిల్లాలో తొలి క్యాంటీన్‌గా ఎంపికైన దీనిని శ్రీలక్ష్మి ఎస్ఎల్ఎఫ్ సభ్యురాలు ఎన్. రహీనా భాను నిర్వహిస్తారని, ఇక్కడ నాణ్యమైన టిఫిన్స్, వెజ్, నాన్ వెజ్ భోజనం అందుబాటు ధరల్లో లభిస్తాయని పేర్కొన్నారు. ఈ క్యాంటీన్ విజయవంతమైతే మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వివి రమణ, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ నాగరాజు, మెప్మా డీపీఎంయూ టీఈ సందీప్, డీఆర్పీ రాజశేఖర్, మార్కెట్ చైర్మన్ గవిరెడ్డి రమణ, టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, స్థానిక నాయకులు బంగారు రాజు, రుత్తల కృష్ణ, క్యాంటీన్ రాజు, మధు, చింటూ, శ్రీకాంత్,లాలం మురళి, పైలా రమణ, మార్కెట్ రాజా, రాజ్ కుమార్, మెప్మా సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# పెదగొలుగొండపేటలో మూతపడిన పాఠశాల పునఃప్రారంభించాలి

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర వినతి



**నాతవరం మే 20 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలోని నాతవరం మండలం పెదగొలుగొండపేట గ్రామంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఉండవల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల పునరుద్ధరణపై ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ 1961లో స్థాపించబడిన ఈ పాఠశాలలో చదివిన అనేక మంది ఇంజనీర్లు, వైద్యులు, అధికారులు, రాజకీయ నాయకులుగా ఎదిగారని తెలిపారు. అయితే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న కారణంతో 2023లో పాఠశాలను మూసివేయడం బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలను తిరిగి ప్రారంభించి అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఈ విద్యాసంవత్సరంలోనే పాఠశాల పునఃప్రారంభానికి జిల్లా అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాలని మంత్రి లోకేష్‌ను విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు సూర్యచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాద హరినాథ్ పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై సచివాలయం ముట్టడి


తాళం వేసిన తెర్నేకల్ గ్రామస్తులు.....






**దేవనకొండ మే 20 (అఖండ భూమి న్యూస్):** తెర్నేకల్ గ్రామంలో తీవ్రంగా తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న ఆయా కాలనీవాసులు సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం నాడు సచివాలయం చేరుకొని అక్కడ సిబ్బంది ఎవరు లేకపోవడంతో ఆగ్రహంతో సచివాలయనికి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. గ్రామంలోని కొండగేరి మాధవ స్వామి గుడి దగ్గర నుండి జమ్మన్ కట్ట వరకు తేర్ బజారు, రామం పేట, ఎరుకుల వీధి,, కొండపేట తీవ్రంగా నీటి ఎద్దడి తాగునీటి సమస్య ఉన్న అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేస్తున్న చాలా నిర్లక్ష్యం వివరిస్తున్నారని ఆగ్రహంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆయా కాలనీవాసులు సచివాలయం చేరుకొని సిబ్బంది లేకపోవడంతో ఆగ్రహంతో సచివాలయం కు తాళం వేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు బజారి, మహబూబ్ బాషా, కె.పి రాముడు లు మాట్లాడుతూ తీవ్రమైన ఎండాకాలంలో తాగునీటి సమస్య ఉందని అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని,ఇది బాధాకరమని గుక్కెడు నీళ్ల కోసం సుదూర ప్రాంతాలకు తల్లి పిల్ల వెళ్లి తెచ్చుకోవాల్సిన పని పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు దాదాపు నాలుగు వార్డు ల ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతుంటే అధికారులు చోద్యం చూస్తున్నారు అని విమర్శించారు సచివాలయం కు అడుగుదామని వెళితే తాళం వేసినా సచివాలయాలే కనపడుతుందని సచివాలయం సిబ్బంది ఇష్టను సారంగా వస్తున్నారని ప్రజలకు జవాబుదారీగా ఉండవలసిన సిబ్బంది చాలా నిర్లక్ష్యంగా వివరిస్తున్నారు వారూ పేర్కొన్నారు విధులకు హాజరుకాకుండా వ్యవహరిస్తున్న వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు పదే పదే తాగునీటి సమస్య వస్తే ఎంపీడీవో కార్యాలయం ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దొడ్డప్ప సుధాకర్ రవీంద్ర శివ ఈశ్వరమ్మ లింగమ్మ శివలక్ష్మి కౌలమ్మ లక్ష్మీ రబియా, సువర్ణ బతుకమ్మ శివమ్మ హనుమంతమ్మ వెంకటలక్ష్మి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# పోరాట నాయకుడి నుంచి డాక్టరేట్ వరకు



**దేవనకొండ, మే 20(అఖండ భూమి న్యూస్):** విద్యార్థి ఉద్యమాల నుండి డాక్టరేట్ దాకా ఎదిగిన మిత్రుడు ఎన్. మాధవకృష్ణ కు విప్లవ అభివందనాలు తెలియజేస్తున్నట్లు సీపీఐ మండల కార్యదర్శి వైరం.నరసరావు తెలిపారు. బుధవారం దేవనకొండ లో పాత్రికేయులతో మాట్లాడుతూ.. కర్నూలు జిల్లా దేవనకొండ మండల కేంద్రానికి చెందిన ఎన్. మాధవ్ తన విద్యార్థి దశ నుండి విద్యారంగ సమస్యలపై పోరాడుతూ.. మరోవైపు చదువు పట్ల అంకితభావం, నిరంతర కృషి, పట్టుదలతో డాక్టరేట్ పట్టా అందుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారని గర్వించదగ్గ విషయమన్నారు. శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం నందు రాజనీతి శాస్త్ర విభాగంలో ప్రొఫెసర్ బి. వి. మురళీధర్ పర్యవేక్షణలో, "ది ఫంక్షనింగ్ ఆఫ్ సెకండరీ స్కూల్స్ అండర్ జిల్లా పరిషత్ ఆఫ్ చిత్తూరు డిస్ట్రిక్ట్ ఇన్ ది స్టేట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్" అనే అంశంపై పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ పొందారని పేర్కొన్నారు. విద్యా రంగంలోని ప్రభుత్వ పాఠశాలల పనితీరు, సమస్యలు, సవాళ్లు, అభివృద్ధి అవకాశాలపై చేసిన ఈ పరిశోధన ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. మాధవ్ గారు గత 15 సంవత్సరాలుగా విద్యార్థి నాయకుడిగా చురుకుగా పనిచేస్తూ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని తెలిపారు. ముఖ్యంగా స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏడు సంవత్సరాల పాటు పనిచేస్తూ ఫీజుల సమస్యలు, హాస్టల్ సమస్యలు, స్కాలర్‌షిప్‌లు, విద్యా సదుపాయాల కల్పన, ప్రభుత్వ విద్యా పరిరక్షణ వంటి అనేక అంశాలపై నిరంతరం పోరాడారు. అంతేకాకుండా జిల్లాలో వామపక్ష విద్యార్థి ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషించి, అనేక మంది విద్యార్థి నాయకులను తీర్చిదిద్దిన నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు. పోరాటాల మధ్యే విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ పరిశోధన పూర్తి చేసి డాక్టరేట్ సాధించడం విశేషం. మారుమూల ప్రాంతం నుంచి వచ్చిన ఒక పోరాట నాయకుడు అకాడమిక్ శిఖరాన్ని అధిరోహించడం ఎంతో మందికి ప్రేరణగా నిలుస్తోంది. ఈ సందర్భంగా వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, వామపక్ష రాజకీయ పార్టీల నాయకులు, మిత్రులు, శ్రేయోభిలాషులు మాధవ్ గారిని ఘనంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఆలమూరులో ఘనంగా ముగిసిన క్రికెట్ ప్రీమియర్ లీగ్

టోర్నీ నిర్వహణలో యువతపై ప్రశంసలు కురిపించిన ఆలమూరు గ్రామ పెద్దలు,నాయకులు.







**ఆలమూరు,మే 20(అఖండ భూమి న్యూస్):** డా. బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరు గ్రామ యువత ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ ఘన విజయంతో ముగిసింది. గత నెల రోజులుగా ఉత్సాహభరితంగా కొనసాగిన ఈ టోర్నమెంట్‌లో మొత్తం 30 జట్లు పాల్గొని ప్రేక్షకులను అలరించాయి. 2026 మే 19వ తేదీ మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ద్రాక్షారామ జట్టు అద్భుత ప్రదర్శన కనబరిచి ముమ్మిడివరం జట్టుపై విజయం సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. విజేత జట్టుకు రూ.50,000 నగదు బహుమతి, రన్నరప్ జట్టుకు రూ.25,000 ప్రైజ్ మనీ అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై క్రీడాకారులను అభినందించారు.టోర్నమెంట్‌ను విజయవంతంగా నిర్వహించిన యువతను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, గ్రామంలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకు ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. యువత ఐక్యత, క్రమశిక్షణ, నిర్వహణ తీరు అందరికీ ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు.భవిష్యత్తులో కూడా గ్రామంలో నిర్వహించే క్రీడా, సామాజిక కార్యక్రమాలకు తమ పూర్తి అండదండలు ఉంటాయని గ్రామ పెద్దలు, నాయకులు హామీ ఇచ్చారు. యువత మంచి కార్యక్రమాలు చేపడితే ప్రతి విషయంలోనూ సహకరిస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు యువత ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలు మరింతగా నిర్వహించాలని ఆకాంక్షించారు.టోర్నమెంట్ ముగింపు సందర్భంగా పాల్గొన్న అన్ని జట్లకు, సహకరించిన గ్రామ పెద్దలకు, ప్రేక్షకులకు మరియు నిర్వాహక బృందానికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర రాష్ట్ర ఐక్య కాపునాడు సంఘం ట్రెజరర్,కోనసీమ జిల్లా కాపు సంఘం అధ్యక్షులు,జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత, ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు, కొత్తపేట నియోజక వర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు,ప్రముఖ పారిశ్రామికవేత్త వంటిపల్లి పాపారావు, ఆలమూరు మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు ఈదల సత్తిబాబు, సొసైటీ అధ్యక్షులు వంటిపల్లి సతీష్, మాజీ ఏఎంసీ డైరెక్టర్ ఈదల నల్లబాబు, ఆలమూరు మాజీ ఉపసర్పంచ్ చల్లా నానాజీ, కొమ్మిశెట్టి శ్రీనివాస్,వెత్సా నానాజీ, చీపురపల్లి గణేష్,తదితరులు పాల్గొన్నారు.

## కొత్తపల్లి జలపాతానికి పర్యాటకుల పోటెత్తారు.



**జీ మాడుగుల, మే 20 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని కొత్తపల్లి జలపాతం బుధవారం పర్యాటకులతో కిక్కిరిసిపోయింది. సమీప ప్రాంతాల్లో జరుగుతున్న మొదకొండమ్మ జాతరకు వచ్చిన భక్తులు, సందర్శకులు జలపాతం అందాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎత్తైన కొండల మధ్య నుంచి జాలువారుతున్న జలధారలు, పచ్చని ప్రకృతి వాతావరణం సందర్శకులను ఆకట్టుకున్నాయి. యువత, కుటుంబ సభ్యులు, చిన్నారులు జలపాతం వద్ద సందడి చేస్తూ ఆనందంగా గడిపారు. కొందరు సెల్ఫీలు, ఫోటోలు తీసుకుంటూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు. పర్యాటకుల రాకతో కొత్తపల్లి పరిసర ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది.

## మాచవరం క్లస్టర్ ఇంచార్జ్ రామారావును పరామర్శించిన గురజాల ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం మే 20 (అఖండ భూమి న్యూస్):** మాచవరం క్లస్టర్ ఇంచార్జ్ టిడిపి మాజీ మండల కన్వీనర్ సీనియర్ టిడిపి నాయకులు ఎడ్లపల్లి రామారావు బుధవారం గుంటూరు వైద్యశాలకు వెళ్లి గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పరామర్శించారు. ఈ సందర్భంగా డ్యూటీ డాక్టర్లతో మాట్లాడుతూ రామారావుకు మెరుగైన వైద్యం అందించాలని ఆయన త్వరగా కోలుకోవాలని అన్నారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీటీసీ చల్లపల్లి నరసింహారావు మరియు రామారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## రేపు జొన్నగిరికి మంత్రి కొల్లు రవీంద్ర రాక ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డిఓ ఓబులేష్




**తుగ్గలి మే 20 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని జొన్నగిరి గోల్డ్ మైన్స్‌కు రేపు అనగా 22న రాష్ట్ర గనులు, భూగర్భశాఖ మంత్రి కొల్లు రవీంద్ర ఎమ్మెల్యే కే ఈ శ్యామ్ కుమార్ లు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను పత్తికొండ ఆర్డీఓ ఓబులేష్ పరిశీలించారు. బుధవారం జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రాంతాన్ని సందర్శించిన ఆర్డీఓ ఓబులేష్, మంత్రి పర్యటనకు సంబంధించి భద్రతా ఏర్పాట్లు, వేదిక, రహదారుల పరిస్థితి, పార్కింగ్ సౌకర్యాలు, తాగునీరు తదితర అంశాలను అధికారులతో కలిసి సమీక్షించారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో తహసిల్దార్ ఎస్ రవి, సర్వేయర్ సుధాకర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరాముడు, వీఆర్వో రంగన్న,జిఎం, బాలాజీ, పిఆర్ఓ రాజేష్, రెవెన్యూ, పోలీస్, మైన్స్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## జన్ భగీధారి అభియాన్ గ్రామసభలు నిర్వహణ



**పాడేరు, మే 20 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కలిగి ఉండటం, , అర్హుల గుర్తింపు లక్ష్యంగా "జన్ భగీధారి అభియాన్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డేవిడ్ రాజు తెలిపారు. జి.మాడుగుల మండలం కే.కోడపల్లి, గేమ్మిలి సచివాలయాల్లో బుధవారం జన్ భగీధరి అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీఎం జన్మన్ పథకాలతో పాటు జన్ మన్ హౌసింగ్,గ్రావీ కిసాన్, జన్ ధన్ అకౌంట్స్, ఆయుష్మాన్ భారత్ తదితర కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి అర్హుల వివరాలను నమోదు చేశారు. ఎంపిక చేసిన 14 గ్రామాల్లో షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహిస్తామని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు, ఐసీడీఎస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. హెల్త్ క్యాంపులు, పోషణ స్టాల్స్ ఏర్పాటు చేసి గ్రామస్తులకు సేవలు అందించారు. ఇతర గ్రామస్థాయి సచివాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పత్తి దిగుమతులపై దిగుమతి సుంకాన్ని రద్దు చేయవద్దని ప్రభుత్వానికి : నల్లమడ రైతు సంఘం విజ్ఞప్తి



**చిలకలూరిపేట మే 20( అఖండ భూమి న్యూస్):** పత్తి దిగుమతులపై 11% దిగుమతి సుంకాన్ని రద్దు చేయవద్దని, పత్తి ఎగుమతులను అనుమతించమని నల్లమడ రైతు సంఘం నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు, బుధవారం నాడు నల్లమడ రైతు సంఘం నేతలు మీడియా సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో డాక్టర్ కొల్లా రాజా మోహనరావు మాట్లాడుతూ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మరియు ఇతర ప్రతినిధులు సమావేశమై.. పత్తి ధరల స్థిరీకరణ పేరుతో పత్తి దిగుమతులపై ఉన్న 11% దిగుమతి సుంకాన్ని రద్దు చేయాలని, అలాగే పత్తి ఎగుమతులను నియంత్రించాలని కోరినట్లు పత్రికలలో వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి అని పత్తి దిగుమతులపై ఉన్న ఈ 11% సుంకం మన దేశీయ రైతులకు ఒక రక్షణ కవచంలా పనిచేస్తోందనీ రైతులకు ప్రయోజనకరంగా ఉంటూ, ధరల స్థిరత్వానికి తోడ్పడుతున్న ఇలాంటి చర్యలను ఉపసంహరించుకోవడం పత్తి రైతులకు తీవ్ర నష్టాన్ని చేకూరుస్తుందనీ ఈ సుంకాన్ని రద్దు చేస్తే విదేశీ పత్తి భారీగా దిగుమతి అవుతుంది. దీనివల్ల దేశీయ వస్త్ర మిల్లులు తక్కువ ధరకే లభించే విదేశీ పత్తి వైపు మొగ్గు చూపుతాయి తప్ప, మన దేశీయ రైతుల పత్తిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపవు. ఫలితంగా, అంతర్జాతీయ మార్కెట్ ప్రభావంతో దేశీయంగా పత్తి ధరలు ఘోరంగా పడిపోతాయని గత అనుభవాలు స్పష్టం చేస్తున్నాయి.ముఖ్యంగా పంట చేతికి వచ్చే గరిష్ట కాలంలో ,రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకే అమ్ముకోవాల్సి వస్తోందనీ. ఇలాంటి పరిస్థితుల్లో ఈ 11% సుంకాన్ని రద్దు చేస్తే, ధరలు మరింత పతనమై రైతులు కోలుకోలేని సంక్షోభంలో కూరుకుపోతారన్నారు, అమెరికా వంటి అగ్రరాజ్యాలే ప్రపంచ వాణిజ్య సంస్థ నియమాలను సైతం పక్కనపెట్టి తమ దేశ రైతుల ప్రయోజనాలను కాపాడుకుంటున్న తరుణంలో.. మన దేశంలో ఉన్న సుంకాలను రద్దు చేసి రైతులను నష్టాల్లోకి నెట్టడం ఎంతమాత్రం తగదు కావున, పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 11% దిగుమతి సుంకాన్ని యథాతథంగా కొనసాగించాలని, పత్తి ఎగుమతులను అనుమతించమని , నల్లమడ రైతు సంఘం తరపున డిమాండ్ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు

## రాత్రి వేళల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్నా దొంగలు

మోటారు సైకిల్ వాహనాలు ను మాయం చేస్తున్న దొంగల ముఠా

మెయిన్ రోడ్డు లో స్కూటర్ చోరీ విఫలయత్నం

చోరీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నా దృశ్యాలు... సీసీ కెమెరాల లో నమోదు

రాత్రి వేళల్లో గస్తీ పెంచాలని కోరుతున్న పుర ప్రజలు, సీనియర్ సిటీజన్స్



**చిలకలూరిపేట మే 20 (అఖండ భూమి న్యూస్):** పట్టణంలో బైక్ చోరీలు పెరిగిపోయాయి. దొంగలు బీభత్సనికి పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇటీవల పట్టణంలో ని పలు ప్రాంతాల్లో మోటారు సైకిల్ దొంగతనాలు విపరీతంగా పెరిగిపోయాయి. ఇంటి బయట బైక్ పార్కు చేసి ఉదయాన్నే లేచి చూసే సరికి బైక్ కనిపించకుండా పోతుంది. రాత్రి వేళల్లో దొంగలు ఆవిధంగా సంచరిస్తున్నారు. అలాంటి దొంగ తనమే పట్టణంలో తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఇద్దరు దొంగలు పట్టణంలోని శరాఫ్ బజార్ లో ఇంటి ముందు పార్కు చేసిన స్కూటర్ ను చోరీ చేసేందుకు వచ్చి....తాళాలు వేసిన స్కూటర్ ను చోరీ చేయబోయారు....ఇంత లో ఏదో అలికిడి వినపడగానే గమనించిన దొంగలు అక్కడి నుంచి వేగంగా పారిపోయారు. ఇలా ఈ మధ్య కాలంలో అనేక బైకులు చోరీ అయ్యాయి. పోలీసులు ఇప్పటికైనా స్పందించి రాత్రి వేళల్లో గస్తీ పెంచి చోరీలు కాకుండా చూడాలని పుర ప్రజలు కోరుతున్నారు.

## కుండల సాయి కుమార్ యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరిన ధార జగన్నాధపురం గ్రామస్తులు



**రౌతులపూడి, మే 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,రౌతులపూడి మండలం ధార జగన్నాధపురంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి,వీబీ జీ రామ్ జీ కన్వీనర్,ప్రత్తిపాడు బీజేపీ ఇంచార్జి కుండల సాయి కుమార్ యాదవ్ సమక్షంలో గ్రామానికి చెందిన అల్లు నాగ సింహాద్రి ఆధ్వర్యంలో సుమారు 80 మంది యాదవ సామాజిక వర్గానికి చెందిన యువకులు,మహిళలు, గ్రామస్తులు బీజేపీలో చేరి కమలం కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా కుండల సాయి కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై దేశ ప్రజల్లో రోజురోజుకూ విశ్వాసం పెరుగుతోందని అన్నారు.మోడీ అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని,పేదలు,రైతులు,మహిళలు,యువత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నిర్ణయాలు ప్రజలను బీజేపీ వైపు ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,మౌలిక వసతులు,ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం ముందంజలో సాగుతోందని చెప్పారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి యువత పెద్ద ఎత్తున ముందుకు వస్తోందని,రాబోయే రోజుల్లో ఇంకా భారీ స్థాయిలో చేరికలు ఉంటాయని కుండల సాయి కుమార్ యాదవ్ తెలిపారు.రాష్ట్రంలో పివిఎన్ మాధవ్,జిల్లాలో బిక్కిన విశ్వేశ్వరరావు నాయకత్వంలో పార్టీ కొత్త పుంతలు తొక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వపు నియోజకవర్గ కన్వీనర్ ఘంటా బాలు దొర,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మారే నాగరాజు,యువ నాయకులు కుండల హేమంత్ యాదవ్,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

## కాత్రేనికోన లో ఈరోజు మెడికల్ షాపుల బంద్




**కాత్రేనికోన, మే 20 (అఖండ భూమి న్యూస్):** కాత్రేనికోనలో బుధవారంమందుల దుకాణాలు మూతపడ్డాయి. దీంతో రోగులు మందుల కొనుగోలుకు ఇబ్బందులు పడ్డారు. ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల మెడికల్ షాపులకు జరుగుతున్న నష్టాన్ని నిరసిస్తూ దేశవ్యాప్త బంద్ పిలుపు మేరకు కాత్రేనికోనలో బుధవారం మందుల దుకాణాలు మూతపడ్డాయి. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా కాత్రేనికోన మండలంలోని అన్ని మెడికల్ షాపులు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. అయితే అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ఉండేందుకు అధికారుల ఆదేశాల మేరకు గేటు సెంటర్‌లోని శ్రీ శివసాయి కృష్ణ మెడికల్ షాపును విక్రయాల కోసం కొనసాగిస్తున్నారు. అత్యవసర మందులు అవసరమైన వారు అక్కడ పొందవచ్చని యూనియన్ నాయకులు తెలిపారు.

## మాచవరంలో మెడికల్ షాపుల ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న మెడికల్ షాపు యజమానులు




**మాచవరం మే 20 (అఖండ భూమి న్యూస్):** అఖిలభారత కెమిస్ట్రీల సమైక్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆల్ ఇండియా మెడికల్ షాపుల బంద్ కార్యక్రమంలో భాగంగా మాచవరంలో మెడికల్ షాప్ యజమానులు స్వచ్ఛందంగా బుధవారం మెడికల్ షాపులు మూసివేశారు. ఈ సందర్భంగా వారు షాపుల ఎదుట నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా అఖిల భారత కెమిస్ట్రీల సమైక్య పిడుగురాళ్ల శాఖ అధ్యక్షులు వంశీ ఈ బంద్ కార్యక్రమంలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఆన్లైన్ మెడిసిన్ పంపిణీ ద్వారా ఎన్నో అనర్థాలు జరుగుతాయి అని డాక్టర్ సలహా లేకుండా మందులు పంపిణీ చేయడం శ్రేయస్కరం కాదన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఈ ఆన్లైన్ విధానాన్ని రద్దుచేసి మెడికల్ షాపుల ద్వారా డాక్టర్ సలహారమేలకే మందులు పంపిణీ చేయాలని కోరుతున్నామన్నారు అలాగే ఈ ఆన్లైన్ విధానం ద్వారా డ్రగ్స్ కూడా సప్లై అయ్యే అవకాశం ఉందని దీనివల్ల యువత చెడు మార్గాన వెళ్లి అవకాశముందని వంశీ అన్నారు. ఈ కార్యక్రమంలో మాచవరం మెడికల్ షాపుల యజమానులు నరసింహారావు, రమేష్ ,కాశయ్యచారి ,నాగేశ్వరరావు, కాశి ,శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## ఆన్లైన్ ద్వారా మందుల విక్రయాలను డిస్కౌంట్ లను నియంత్రించాలి





**శంఖవరం మే 20 (అఖండ భూమి న్యూస్):** ఆన్లైన్ ద్వారా మందులు విక్రయాలను డిస్కౌంట్లను నియంత్రించాలని మెడికల్ షాపుల యూనియన్ ప్రెసిడెంట్ ఓ రామస్వామి తెలిపారు. ఆన్‌లైన్ ఫార్మసీ (ఈ-ఫార్మసీ) విధానాన్ని, భారీ డిస్కౌంట్లను నిరసిస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ (ూ×ాజణ) ఇచ్చిన పిలుపు మేరకు శంఖవరం మరియు రౌతులపూడి గ్రామాల్లో మందుల దుకాణాలను మందుల షాపుల యజమానులు యూనియన్ ప్రెసిడెంట్ ఓ రామస్వామి ఆదేశాల మేరకు స్వచ్ఛందంగా మూసివేసి కత్తిపూడి జాతీయ రహదారి ప్రక్కన భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలను, డిస్కౌంట్లను నియంత్రించాలని,ఆన్‌లైన్ మెడికల్ షాపులకు ప్రభుత్వం అనుమతులు ఇవ్వడాన్ని సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని,సరైన డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్నారని, దీనివల్ల ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని ఆరోపించారు. ూ× ఆధారిత ఫేక్ ప్రిస్క్రిప్షన్లు, యాంటీబయాటిక్స్ దుర్వినియోగం పెరుగుతోందని ఆందోళన వ్యక్తం అవుతోంది. అలానే కార్పొరేట్ ఈ-ఫార్మసీలు 20 శాతం నుంచి 50 శాతం వరకు భారీ డిస్కౌంట్లు ఇస్తూ చిన్న మెడికల్ షాపులను దెబ్బతీస్తున్నాయని తెలిపారు. తక్షణమే ఆన్లైన్ మెడికల్ అమ్మకాలను నిలిపివేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ధర్నాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓరిగంటి పాపారావు, కడారి సూరిబాబు, గాబు సూరిబాబు తోట సురేష్,మణికంఠ, కాంతారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కార్మికులతో బీజేపీ నేతల సమావేశం

ఎండ తీవ్రతలో మజ్జిగ పంపిణీ చేసిన కుండల సాయికుమార్ యాదవ్



**ప్రత్తిపాడు, మే 20 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం పెద్దిపాలెం గ్రామంలో ఉపాధి హామీ పనులను బీజేపీ నాయకులు పరిశీలించారు.కాకినాడ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి,జిల్లా వీబీ జి రాం జీ పథకం కన్వీనర్ కుండల సాయికుమార్ యాదవ్..జిల్లా బీజేపీ అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు సూచనల మేరకు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉపాధి హామీ కార్మికులకు అందుతున్న రోజువారీ వేతనం,పనిదినాలు,పనిముట్ల సరఫరా తదితర అంశాలపై ఆరా తీశారు.పథకం అమలు విధానం,లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు.కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మికులకు సూచించారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 125 రోజుల పనిదినాలు,రోజుకు రూ.308 కనీస వేతనం కూటమి ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.అనంతరం ఎండ తీవ్రత దృష్ట్యా ఉపాధి కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మారే బుజ్జి,జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కందా వీరస్వామి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఉషారాణి,జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొరగడ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎండల తీవ్రత నేపథ్యంలో మున్సిపల్ కార్యాలయంలో ఉచిత మజ్జిగ పంపిణీ



**చిలకలూరిపేట మే 20 (అఖండ భూమి న్యూస్):** స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నాడు ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండల తీవ్రత మరియు ఉష్ణోగ్రతలు భారీగా పెరిగే అవకాశం ఉందని జిల్లా అధికారులు సూచించినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ ఆఫీస్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఎండదెబ్బకు గురికాకుండా ఉండేందుకే ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కమిషనర్ పేర్కొన్నారు. ప్రజలంతా ఎండల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## మాచవరంలో ఘనంగా కాసు బ్రహ్మానందరెడ్డి వర్ధంతి వేడుకలు

కేంద్ర మంత్రిగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలు చేశారు. కన్వీనర్ మద్దు ప్రసాద్



**మాచవరం మే 20 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర మంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా దివంగత కాసు బ్రహ్మానందరెడ్డి గవర్నర్గా దేశానికి రాష్ట్రానికి ఎన్నో సేవలు చేశారని వైసిపి మాచవరం మండల కన్వీనర్ మద్దు ప్రసాద్ అన్నారు. కాసు బ్రహ్మానందరెడ్డి 32వ వర్ధంతి వేడుకలు పురస్కరించుకొని బుధవారం మాచవరం బస్టాండ్ సెంటర్లోని బ్రహ్మానందరెడ్డి విగ్రహానికి వైసీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ చిట్టిప్రోలు గురవయ్య మాట్లాడుతూ మాచవరం మండలానికి ఒకప్పుడు విద్యుత్ సౌకర్యం కూడా లేదని అలాంటి సమయంలో కాసు కుటుంబం వెంగళ్రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్తును ఏర్పాటు చేశారని అలాగే పల్నాడు ప్రాంత రైతాంగానికి నాగార్జునసాగర్ ద్వారా నీటిని విడుదల చేసి రైతులను ఆదుకున్న ఘనత కాసు కుటుంబానికి అన్నారు అలాగే కాసు కుటుంబంలో ముఖ్యమంత్రి ఎమ్మెల్యేలుగా కొనసాగారన్నారు. ఈ రాష్ట్రంలోకి ముఖ్యంగా పల్నాడు ప్రాంతానికి కాసు కుటుంబానికి ఎంతో విడదీయని బంధం ఉందన్నారు అనంతరం కాసు బ్రహ్మానంద రెడ్డి చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ రాగిడి నరేష్, అంబటి కోటయ్య మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ వంకాయల రమేష్ ముండ్లపాటి చిన్న ఆంజనేయులు గడ్డం శ్రీనివాసరావు ఏసు పొంగు రామారావు లైన్మెన్ దారం లక్ష్మిరెడ్డి చింతా రెడ్డి పుల్లారెడ్డి వైసీపీ మీడియా కన్వీనర్ జక్కుల కొండలు ఆరే పూర్ణయ్య తండు కాసులు గౌడ్ కాబట్టి కిషోర్ రమేష్ ఇంకా పలు గ్రామాల వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

## పిడుగురాళ్లలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఓపి సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే యరపతినేని



**మాచవరం మే 20 (అఖండ భూమి న్యూస్):** పిడుగురాళ్ల పట్టణ సమీపంలోని బ్రాహ్మణపల్లి హైవేలో నూతనంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పలనాడు ప్రభుత్వ వైద్యశాల గోపి విభాగాన్ని బుధవారం గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు ఈ వైద్యశాలలో పని చేసేందుకు అర్హత సాధించిన వారికి నియామక పత్రాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు అలాగే డీఎంఈవో రాధికా రెడ్డి డిఆర్ఓ నరదమని గురజాల ఆర్డీవో మురళీకృష్ణ గుంటూరు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సుందరాచారి పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత సూపర్డెంట్ గౌరీ స్పెషల్ ఆఫీసర్ రామన్ పాల్గొన్నారు. అనంతరం గురజాల ఎమ్మెల్యే ఎరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ సెక్టార్ లోనే పిడుగురాళ్ల మెడికల్ కాలేజీ నిర్వహిస్తున్నామన్నారు ఈ మెడికల్ కాలేజీ నిర్మాణానికి సుమారు 800 కోట్ల పైగా ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పిడుగురాళ్ల మెడికల్ కాలేజ్ ప్రభుత్వం నడపటం ఎంతో హర్షించదగ్గ విషయం అన్నారు ఎందుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మంత్రి నారా లోకేష్ ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయులు తను కూడా ఎంతో కృషి చేశానన్నారు. పల్నాడు ప్రాంత ప్రజానీకానికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పల్నాడుకు అతి చేరువలోనే ఈ మెడికల్ కాలేజీ ఉందన్నారు ఇకనుంచి ప్రజలు ఎటువంటి ఎమర్జెన్సీ అయినా ఆరోగ్య ఇబ్బందులు వచ్చిన నేరుగా ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి చికిత్స చేయించుకోవచ్చు అన్నారు అనంతరం పలు విభాగాలను ఆయన ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## బాల్య వివాహాల నిర్మూలనకు జేఎం తండా చారిత్రాత్మక ప్రతిజ్ఞ!







**పత్తికొండ మే 20 (అఖండ భూమి న్యూస్):** విద్యార్థుల,సమాజం యొక్క భవిష్య త్తును రక్షించడం కోసం మండు టెండల ను సైతం లెక్కచేయక,జేఎం.తండా ప్రా థమిక పాఠశాల 'షైనింగ్ టీచర్' ఎం.క ళ్యాణి శక్తివంతమైన సామాజిక విప్లవా నికి శ్రీకారం చుట్టారు.?బుధవారం పత్తి కొండ మండలం పరిధిలోని గిరిజన గ్రా మం జేఎం తండాలో ఒక చారిత్రాత్మక మైలురాయి నమోదైంది. రాష్ట్రవ్యాప్తం గా బాల్య వివాహాల సమస్యపై తీవ్ర చ ర్చ జరుగుతున్నాయి ఈ మారుమూల గ్రామం జెఎం తాండ అందరికీ ఆదర్శం గా నిలిచింది గ్రామంలో పెద్దలు,స్థానిక అధికారులు,ప్రజల భాగస్వామ్యంతో సమావేశం నిర్వహించారు.ఈ సమావే శంలో షైనింగ్ టీచర్ శ్కళ్యాణి కుమారి గ్రామప్రజలనుఉద్దేశించి ప్రసంగిస్తూ. చి న్న వయసులో పెళ్ళిళ్లు చేయడం వల్ల కలిగే తీవ్రమైన ఆరోగ్యసమస్యలు, మా నసిక ప్రభావాలు చట్టపరమైన పరిణా మాలను గురించి వివరించారు. వేసవి ప్రచారంలో భాగంగా టీనేజ్ పిల్లలు ఉ న్న ప్రతి ఇంటిని ఆమె సందర్శించారు. ఆమె నిరంతర కృషి ఎట్టకేలకు అందరి నీ ఒకే తాటిపైకి తెచ్చి చారిత్రాత్మక ఏకా భిప్రాయానికి దారితీసింది.?ఆమె ప్రచా రంతో తీవ్రంగా ప్రభావితమై,స్ఫూర్తి పొం దిన గ్రామస్తులు జేఎం తండాను "బాల్య వివాహాలు లేని గ్రామం"గా ప్రకటిస్తూ ఏ కగ్రీవంగా తీర్మానం చేశారు.ఈ తీర్మానం అనంతరం కళ్యాణి కుమారి ఆధ్వర్యం లో గ్రామ అధికారులు,పెద్దలు, మహిళ లు,విద్యార్థులు కలిసి ఒక శక్తివంతమై న,ప్రతిజ్ఞ చేశారు."మేము ఎట్టి పరిస్థితు ల్లోనూ అమ్మాయిలకు 18 సంవత్సరా లు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు నిండకుండా వివాహాలు చేయబోమని హృదయపూర్వకంగా ప్రతిజ్ఞ చేస్తున్నా ము.మా ప్రాంతంలో బాల్యవివాహాలను సమిష్టిగా నిరోధిస్తాం.మా పిల్లలు ఉన్న త శిఖరాలను అధిరోహించడానికి వారు ఉన్నత విద్యను పూర్తిచేసేలా చూస్తాం." మార్పు ఆగ్రామంలో కనిపిస్తోంది యుక్త వయసు పిల్లలు ఉన్న ఇళ్లపై "మేము బాల్య వివాహాలకు దూరం.నా వయసు పెళ్ళికి కాదు,చదువుకోవడానికి"అని రా సి ఉన్న పోస్టర్లు ప్రముఖంగా దర్శనమి స్తున్నాయి.?ఈ కార్యక్రమంలో అంగన్‌వా డీ టీచర్,వైద్యశాఖ అధికారులు,పూర్వ విద్యార్థులు.కోనేటి ఎన్జీవో సిఎస్ఎల్ రామాంజనేయులు పత్తికొండ మేజర్ గ్రామ పంచాయతీ ఈవో నరసింహులు ఎస్టి సెల్ రాష్ట్ర నాయకులు సోమ్లా నా యక్ తదితరులు పాల్గొన్నారు

## ఉద్యాన పంటల సాగుతో, రైతులకు ఆర్థిక స్థిరత్వం.. రాష్టానికి ఆదాయం : ప్రత్తిపాటి

ప్రభుత్వ ప్రోత్సాహకాలు, రాయితీల సద్వినియోగంతో, తక్కువ పెట్టుబడి, శ్రమతో ఉద్యాన పంటలతో అధిక లాభాలు

అధిక ఉష్ణోగ్రతలు.. వర్షాలు.. వర్షాభావ పరిస్థితుల్ని తట్టుకొనే పండ్లు, పూలతోటలు, ఆయిల్ పామ్ సాగుతో కర్షకుల కష్టానికి తగ్గ ప్రతిఫలం

ప్రభుత్వం ఏర్పాటు చేసే కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఈ-మార్కెటింగ్ సౌకర్యాలతో అమ్మకం సమస్యల నుంచి రైతులకు విముక్తి



**చిలకలూరిపేట మే 20 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యాన పంటల సాగుపెంపుపై దృష్టి సారించడం వల్ల, రాష్ట్రంతో పాటు.. రైతాంగానికి లబ్ధి కలుగుతుంది. సంప్రదాయ వ్యవసాయ విధానాలతో నష్టాల పాలవుతున్న రైతులకు ఉద్యాన పంటలసాగు తమ జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందనే చెప్పాలి. ముఖ్యంగా. చిన్న, సన్నకారు రైతు కుటుంబాల ఆర్థిక పరిస్థితి తప్పకుండా మెరుగు పడుతుంది. దాంతో పాటే రాష్ట్ర వ్యవసాయరంగం గణనీయమైన పురోగతి సాధించి, దేశానికే ఆదర్శంగా నిలుస్తుంది. ఉద్యాన పంటల సాగులో ఇప్పటికే దేశంలో ముందంజలో ఉన్న రాష్ట్రం... రాయలసీమతో పాటు.. ఆయా పంటల సాగుకు అనువైన ఇతర ప్రాంతాలను హార్టీ కల్చర్ హబ్ గా మార్చేందుకు మరిన్ని చర్యలు తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వం ఉద్యాన పంటల సాగు ప్రోత్సాహం దిశగా తీసుకుంటున్న చర్యలు తప్పక సత్ఫలితాలనిస్తాయి. పండ్లు, పూల తోటలు, ఆయిల్ పామ్ వంటి భిన్నమైన పంటల సాగుతో రైతులకు ప్రత్యక్షంగా అనేక లాభాలు చేకూరుతాయి. తక్కువ ఖర్చు.. స్వల్ప పెట్టుబడితో సంప్రదాయ పంటలకంటే అధిక ఆదాయం రైతులు పొందవచ్చు. ఎక్కువ ఎండలు. అధిక వర్షాలు.. వర్షాభావ పరిస్థితులను తట్టుకొని నిలకడైన ఉత్పత్తిని అందించడంలో ఉద్యాన పంటలది ఎప్పుడూ పైచేయే. ప్రభుత్వం ఇప్పటికే చేపట్టిన నీటి భద్రత చర్యలకు ఈ తరహా పంటల సాగు మరింత మేలు చేస్తుంది. తక్కువ నీటితో ఎక్కువ దిగుబడి ఉద్యాన పంటలతోనే సాధ్యమవుతుంది. ఉద్యాన ఉత్పత్తుల ఎగుమతులతో రైతులకు మునుపెన్నడూ చూడని లాభాలు సొంతమవుతాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసే కోల్డ్ స్టోరేజీలు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఈ-మార్కెటింగ్ సౌకర్యాలతో పంట ఉత్పత్తుల అమ్మకం సమస్యలు, దళారుల దోపిడీ నుంచి రైతులకు విముక్తి లభిస్తుంది. సాగుదారులకే కాకుండా .. అదనపు ఉపాధి అవకాశాల లభ్యతతో నిరుద్యోగులు, బడావ్యాపారులతో పాటు..చిన్నాచితకా వర్తకులకు అదనపు ప్రయోజనాలు లభిస్తాయి.

**పండ్లతోటల సాగుతో.. ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందుతాయి.**

ఇప్పటికే ఆయిల్ పామ్ సాగులో దేశంలోనే రాష్ట్రం అగ్రగామిగా ఉంది. చిత్తూరు, కడప, అనంతపురం, ఏలూరుతో పాటు, ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఈ సాగు అధికంగా ఉంది. దీన్ని మరింత పెంచడంతో పాటు.. ఉద్యాన సాగులో ప్రధానమైన పండ్ల తోటల పెంపకం విరివిగా సాగులోకి వస్తుంది. మామిడి, అరటి, బొప్పాయి. సపోటా, నిమ్మ, దానిమ్మ, జామ, బత్తాయి, కొబ్బరి అవకాడో, రేగు, డ్రాగన్ ఫ్రూట్ వంటి పంటల సాగుతో, ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులు అందించి, వారి ఆరోగ్య పరిరక్షణకు దోహదపడిన ప్రధాన రాష్ట్రంగా ఏపీ దేశానికే మార్గదర్శిగా నిలుస్తుంది. రాష్ట్ర రైతాంగం ఉద్యాన శాఖ సూచనలు, సలహాలు, శిక్షణను అమలు పరిచే దిశగా వెంటనే అడుగులు వేయాలి. ప్రభుత్వం ఉద్యాన సాగుకు అందించే ప్రోత్సాహకాలు, రాయితీలతో పాటు, మైక్రోఇరిగేషన్ విధానాలపై లభించే భారీ సబ్సిడీలను సద్వినియోగం చేసుకోవాలి. కొత్త పండ్ల తోటల సాగు.. నర్సరీలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే ఆర్థిక సాయంతో ఉత్తమ ఫలితాల సాధనతో తెలుగు రైతులు, దేశ రైతాంగానికే స్ఫూర్తినిచ్చేవారిగా నిలవాలి. నీటి ఎద్దడి అధికంగా ఉండే పల్నాడు జిల్లా రైతాంగం ఉద్యాన పంటల సాగుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. రాష్ట్ర వ్యవసాయ శాఖ, ముఖ్యంగా ఉద్యాన శాఖ అందిస్తున్న అవకాశాల సద్వినియోగంపై ప్రతి రైతూ ప్రత్యేక దృష్టి పెట్టాలి." అని ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు.

## మిస్సింగ్ కేసుగా నమోదైన యువకుడు దారుణ హత్య

కేసును చేదించిన పోలీసులు.





**ఎర్రగొండపాలెం,) మే 20 (అఖండ భూమి న్యూస్):** ఒక తప్పు ఒక నిండు ప్రాణానికి అంతం పలికితే,క్షణికావేశం ఒక కుటుంబాన్ని అంధకారంలోకి నెట్టింది.ఇటీవల ఎర్రగొండపాలెం చోటు చేసుకున్న ఘటన.వివరాల మేరకు ఈ నెల 13వ తేదీన అదృశ్యమైన ఆంజనేయులు (25) అనే యువకుడు హత్యకు గురయ్యాడు.ఈనెల 16వ తేదీన ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ లో ఆంజనేయులు కనిపించట్లేదని చల్లా వెంకట రావు ఫిర్యాదు చేయగా పోలీసులు వెంటనే విచారణ చేపట్టారు.సెల్ఫోన్ ఆధారంగా బోడిరెడ్డి పల్లి జంక్షన్ వద్ద అనుమానాస్పదంగా ఉన్న ముద్దాయిలు ఆవుల వెంకటనారాయణ,ఆవుల రవణ లను అదుపులోకి తీసుకొని విచారించగా వారు ఈ నేరాన్ని చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.వారి వాంగ్మూలంమేరకు మృతుడు ఆంజనేయులు 13వ తేదీ రాత్రి తాము ఇంట్లో లేని సమయంలో తమ కూతురితో సన్నిహితంగా ఉన్నట్లు,అది చూసి ఆవేశంలో అందుబాటులో ఉన్న అట్లపెనంతో తలపై బలంగా మోదడంతో ఆంజనేయులు అక్కడికక్కడే మరణించినట్లు,వారు ఆ మృతదేహాన్ని ఇంటిలోనే ఉంచుకొని దుర్వాసన వస్తుండడంతో శవాన్ని మాయం చేసే దిశగా పట్టణంలోని షీలా స్కూల్ వెనుక భాగంలో ఉన్న ఒక బోరుబావి వద్దకు శవాన్ని తీసుకెళ్లి ముక్కలు ముక్కలుగా నరికి ఆ బోరు బావిలో పడవేసినట్లు తెలిపారు.నేరం జరిగిన వెంటనే మార్కాపురం జిల్లా ఎస్పీ హర్షవర్ధనరావు ఈ కేసును త్వరితగతిన చేదించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు,మరియు సూచనలు మేరకు డి.ఎస్.పి యు నాగరాజు ఆధ్వర్యంలో సిఐ కే అజయ్ కుమార్,పట్టణ ఎస్ఐ ఎం దేవకుమార్ కేసుపై సమగ్ర విచారణ జరిపి ముద్దాయిలను అరెస్టు చేశారు.అతి కొద్ది సమయంలోనే ఈ హత్య కేసును చేదించిన సిఐ కె అజయ్ కుమార్ ను,పట్టణ ఎస్ఐ ఎం దేవకుమార్ ను మరియు సిబ్బందిని అభినందించారు.బోరుబావిలో ఉన్న మృతదేహ అవయవాలను బయటకు తీసి తదుపరి విచారణ చేపట్టనున్నట్లు డి.ఎస్.పి యు నాగరాజు పాత్రికేయుల సమావేశంలో తెలిపారు.

## ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడి వ్యక్తి మృతి.



**తుగ్గలి మే 20 (అఖండ భూమి న్యూస్):** తుగ్గలి మండలంలోని రామలింగాయపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆకులేటి వెంకోబారావు (35), తండ్రి ఆకులేటి నాగేష్, పిల్లలకు ఈత నేర్పించడానికి వెళ్లి ప్రమాదవశాత్తు కాలుజారి నీటిలో పడిపోయి మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం, వెంకోబారావు గ్రామ సమీపంలోని నీటి ప్రాంతానికి పిల్లలకు ఈత నేర్పించేందుకు వెళ్లారు. ఈ సందర్భంగా ప్రమాదవశాత్తు కాలుజారి లోతైన నీటిలో పడిపోవడంతో మునిగిపోయినట్లు తెలిపారు. అక్కడున్న వారు వెంటనే బయటకు తీశినా అప్పటికే ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు హర్ష (11), చిన్న కుమారుడు వేణు (9). కుటుంబానికి ఆధారమైన వెంకోబారావు ఆకస్మిక మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారు. డి డి ఏ గబ్రు నాయక్



**మాచవరం మే 20 (అఖండ భూమి న్యూస్):** పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పల్నాడు జిల్లా డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గబ్రు నాయక్ అన్నారు. బుధవారం స్వచ్ఛ పదం కార్యక్రమాల్లో భాగంగా మాచవరంలోని చెరువు ప్రాంతంలో చెత్తా చదారాలను పారిశుధ్య కార్మికులచే తొలగించారు. పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశు భ్రంగా ఉంచుకోవాలని అలాగే గ్రామంలో ప్రతి వీధి శు భ్రంగా ఉండాలని ,ప్రజలు కూడా ఎప్పటికప్పుడు చెత్తను పారిశుధ్య కార్మికులకు అందజేయాలన్నారు .అనంతరం మాచవరంలోని చెత్త సంపద కేంద్రాన్ని ఆయన పరిశీలించి అధికారులకు పలు సూచనలు అందజేశారు. గ్రామంలో తిరుగుతున్న స్వచ్ఛ రథం పనితీరును పరిశీలించారు. చెత్త రథం ద్వారా ప్రత్యేక మైక్ ఏర్పాటు చేసి ప్రజలకు ఈ రథం వచ్చింది అన్న విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు గృహవాసులు తమ ఇండ్లలో ఉన్న పాత వస్తువులను ఈ స్వచ్ఛ రథంలో అందజేసి మీ ఇంటికి కావలసిన అన్ని రకాల వస్తువులను తీసుకు వెళ్ళవచ్చు అన్నారు అలాగే స్వచ్ఛ రథంలో ప్రజలకు ఉపయోగపడే వస్తువులను ఎక్కువ శాతం లో ఉంచాలి అన్నారు. తడి పొడి చెత్తను వేరువేరుగా అందజేయాలని సూచించారు స్వచ్ఛరథం పనితీరును ఆయన అభినందించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ప్రసాద్ ఎం సి ఓ లక్ష్మయ్య పంచాయతీ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారుద

## కళ్ళు పోతున్నాయి

నరకంగా మారిన రాత్రి ప్రయాణం

ప్రమాదాలకు ప్రధాన కారణం ఎల్ఈడీ లైట్లు

సగం లైట్ స్టిక్కర్ నిబంధన జాడలేదు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 20 (అఖండ భూమి న్యూస్):** రాత్రి 7గంటల తరువాత వాహనాలు నడపాలంటే భయమేస్తోంది. ఎదురొచ్చే వాహనాల ఎల్ ఈ డి లైట్స్ వల్ల కళ్లు కనిపించకుండపోతున్నాయి.కొత్తగా వచ్చే వాహనాలు కొత్తగా ఎల్ఈడి లైట్స్ తో వస్తున్నాయి. నియంత్రణ జాడ ఎక్కడ లేదు. గతం లో వాహనాల హెడ్ లైట్ కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ ఉండాలి అన్న నిబంధన ఉండేది.. అసలు ఆ రూల్ వుందో తీసేసారో కూడా తెలియట్లేదు . ఎల్ఇడి లైట్ ల వలన ఎదురుగా వచ్చే వాహనాలు కనబడక....కళ్ళు మసకబారి ఏమీ కనపడకుండా పోయి. ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి, కనుక సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్స్ ల కు వస్తున్న శ్రీవస లైట్స్ గురించి చర్య తీసుకొని కనీసం హెడ్ లైట్ల కు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ కానీ, బ్లాక్ పెయింట్ కానీ వేయాలనే రూల్ ను పునరుద్ధరించాలి అని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ

– యం.రాజేష్ చంద్ర,





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 20 (అఖండ భూమి న్యూస్):** బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసమగు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు బుధవారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, నెలవారీ నేర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతలను కట్టుదిట్టంగా నిర్వహించాలని చెక్‌పోస్టుల వద్ద నిరంతర తనిఖీలు నిర్వహిస్తూ, సిబ్బందికి తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. కోర్టు ట్రయల్‌లో ఉన్న కేసులపై సమీక్ష నిర్వహించిన ఎస్పీ, ప్రతి కేసులో సాక్షులు మరియు ముద్దాయిలకు సమన్లు తప్పనిసరిగా అందేలా చూసి త్వరగా నేరస్తులకు శిక్ష పడేలా సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. జిల్లాలోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వారిపై గట్టి నిఘా ఉంచాలి అని, వారి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. ఈ నెలలో నమోదైన కేసులపై పోలీస్ స్టేషన్ వారీగా సమీక్ష నిర్వహించి, అన్ని కేసుల్లో త్వరితగతిన దర్యాప్తు పూర్తి చేయాలని, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సకాలంలో నమోదు చేయాలని సూచించారు. పాత పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించి, వీలైనంత త్వరగా పూర్తి చేసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. ప్రజల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించి, కొత్త సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలపై జరిగే నేరాలపై వేగవంతమైన విచారణ చేపట్టి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. యువత ఆన్‌లైన్ బెట్టింగ్ వలలో పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, బెట్టింగ్‌ను ప్రోత్సహించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృత ఖువగాహన కల్పించి, మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తెలియజేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ కె. నర్సింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్, బాన్సువాడ డీఎస్పీ విఠల్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బాలికపై దారుణం చేసిన నిందితుడికి 20 ఏళ్ల జైలు

పోక్సో ప్రత్యేక కోర్టు కఠిన తీర్పు.. రూ.50 వేల జరిమానా విధింపు



**మహబూబ్ నగర్. మే 20 (అఖండ భూమి న్యూస్):** మహబూబ్‌నగర్ జిల్లా బాలసదన్‌లో మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి పోక్సో ప్రత్యేక కోర్టు 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. అదనంగా రూ.50 వేల నగదు జరిమానా కూడా విధించింది. కోయిలకొండ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన మున్నూరు లక్ష్మయ్య అలియాస్ లక్ష్మయ్య చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) సభ్యుడిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో బాలసదన్‌కు వచ్చి, అక్కడ ఉన్న మైనర్ బాలికను బెదిరించి లైంగిక దాడికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. బాధితురాలు జరిగిన విషయాన్ని ఉపాధ్యాయులకు తెలియజేయడంతో గత ఏడాది మార్చి 17న మహబూబ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. అనంతరం పోలీసులు బాధితురాలి వాంగ్మూలాలు, వైద్య పరీక్షలు, ఫోరెన్సిక్ ఆధారాలు తదితర సాక్ష్యాలను సేకరించి పకడ్బందీగా దర్యాప్తు నిర్వహించారు. కేసును విచారించిన పోక్సో ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి శ్రీమతి తమన్ రాజరాజేశ్వరి నిందితుడిని దోషిగా నిర్ధారిస్తూ 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చారు. ఈ కేసులో సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించిన రూరల్ ఎస్ఐ విజయ్ కుమార్, సీఐ గాంధీనాయక్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.జాన్, కోర్టు లైజన్ అధికారి ఏఎస్ఐ బాలకృష్ణ, కోర్టు డ్యూటీ సిబ్బంది కృష్ణ, రహీం, శంకర్, అశోక్‌రెడ్డి తదితరులను జిల్లా ఎస్పీ డి.జానకి ఐపీఎస్ అభినందించారు.

## ఆర్టీసీ బస్ సర్వీసులను పునరుద్ధరించండి...!



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 20 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా దేవరకొండ నుంచి చండూరు మీదుగా నల్లగొండకు వెళ్లే ఆర్టీసీ బస్సు సర్వీసులు గత నెల రోజుల నుంచి నిలిపివేయడంతో కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, వృద్ధులు, చిన్నపిల్ల తల్లులు అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఉద్యమకారులు కళ్ళెం సురేందర్ రెడ్డి అన్నారు..బుధవారం ఆయన చండూరు బస్టాండ్ లో మాట్లాడుతూ... దేవరకొండ నుంచి బస్సు సర్వీసులను చండూరు మీదుగా నల్లగొండ జిల్లా కేంద్రానికి కనీసం రెండు-ముడు బస్సు సర్వీస్ లను నడపాలని అన్నారు. చాలీచాలని బస్సులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు..సంబంధిత శాఖ అధికారులు స్పందించి నిలిపివేసిన బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని కోరారు...

# ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన : పులిగిల్ల బాలయ్య...!

నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యలపై సుదీర్ఘ చర్చ

భావజాలం, అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతాం : ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి పులిగిల్ల బాలయ్య ఘన సత్కారం, పలు అభివృద్ధి కార్యక్రమాలపై సుదీర్ఘ చర్చ



**ప్రతినిధి కురుపాటి గణేష్ భువనగిరి మే 20 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక అధికారిక ఎంపీ కార్యాలయంలో ఆదివారం ఒక ముఖ్యమైన సమావేశం జరిగింది. భువనగిరి పార్లమెంటు సభ్యులు (ఎంపీ) చామల కిరణ్ కుమార్ రెడ్డిని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య మర్యాదపూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా పులిగిల్ల బాలయ్య ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు..అనంతరం పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు..భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, అలాగే దళిత, వెనుకబడిన వర్గాల సంక్షేమానికి అందుతున్న ఫలాలపై వీరి మధ్య ప్రాథమిక చర్చ జరిగింది..సత్కార కార్యక్రమం అనంతరం, నియోజకవర్గంలో చేపట్టాల్సిన పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు..స్థానికంగా ఉన్న ప్రజా సమస్యలను ఎంపీ దృష్టికి తీసుకెళ్లగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీ హామీ ఇచ్చారు..నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందంజలో ఉంచేందుకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈ సందర్భంగా ఎంపీ పిలుపునిచ్చారు..పార్టీ శ్రేణులు, నాయకులు నిరంతరం ప్రజల్లో ఉంటూ వారి అవసరాలను తెలుసుకుని, స్థానిక అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సూచించారు..ఈ మర్యాదపూర్వక సమావేశంలో పులిగిల్ల బాలయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు, నియోజకవర్గ ప్రముఖులు, ఎంపీ అభిమానులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## సమాచార హక్కు చట్టం అమలుపై కమిషన్ దృష్టి సారించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 20 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర సమాచార కమిషనర్ పీవీ శ్రీనివాస్ రావు ని ఆర్టీఐ చట్టం రాష్ట్ర కార్యదర్శి లెగ్గేల రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం సమాచార హక్కు చట్టం--2005 అమలులో ఉన్న పలు సమస్యలను కమిషన్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా లెగ్గేల రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టానికి సంబంధించిన బోర్డులు ఏర్పాటు చేయడం లేదని, ఉన్నచోట కూడా సంబంధిత అధికారుల వివరాలు ప్రదర్శించడం లేదని తెలిపారు. ఆర్టీఐ చట్టం కింద దరఖాస్తు చేసినప్పటికీ 30 రోజుల్లో అందించాల్సిన సమాచారాన్ని అధికారులు సమయానికి ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతమంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దరఖాస్తుదారులకు తప్పుడు సమాచారం ఇస్తున్నారని, రికార్డులు లేవు, రిజిస్టర్లు లేవు అంటూ ఆర్టీఐ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆర్టీఐ కింద దరఖాస్తు చేసే వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచాల్సి ఉండగా, అధికారులు వాటిని బహిర్గతం చేస్తున్నారని పేర్కొన్నారు. అలాగే అనేక మంది దరఖాస్తుదారులు రాష్ట్ర కమిషన్ వరకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని కాలరాసే విధంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి మండల స్థాయిలో సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా కమిషన్ ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర సమాచార కమిషనర్‌ను కోరినట్లు తెలిపారు.

# ఫ్రీ ప్రైమరీ పి.ఎం.శ్రీ విద్యను అంగన్వాడీ లకే ఇవ్వాలి,

కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని

అంగన్వాడీ టీచర్స్ మరియు హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా అధ్యక్షాకార్యదర్శులు భానుమతి,రాజమణి







**బెల్లంపల్లి మే 20 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణ అంగన్వాడి టీచర్స్ అలాగే హెల్పర్స్ సమస్యలు పరిష్కరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం వినతి పత్రం అందించడం జరిగింది.అనంతరం అంగన్వాడీ టీచర్స్ఉ హెల్పర్స్ యూనియన్(సిఐటియు)జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ... అంగన్వాడీ టీచర్స్,హెల్పర్స్కు ఏప్రిల్ నెల వేతనం ఇప్పటి వరకు రాలేదు.వేతనాలు చాలా ఆలస్యం కావడంతో అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఎండాకాలంలో పెళ్ళిళ్ళు,ఫంక్షన్లు ఎక్కువగా ఉంటాయి,ఇలాంటి సందర్భాల్లో వేతనాలు రాకపోతే ఎంత ఇబ్బందిగా ఉంటుందో ప్రభుత్వం ఆలోచించాలన్నారు.ప్రతి నెల కట్టాల్సిన ఈ.ఎం.ఐ.లు ఆగిపోయి అనేక ఇబ్బందులుపడుతున్నారన్నారు.కావున వెంటనే ఏప్రిల్ నెల వేతనం చెల్లించాలని కోరుతున్నామన్నారు.అలాగే అత్యంత ప్రమాదకరమైన ప్రస్తుత ఫ్రీ ప్రైమరీ విధానాన్ని వెనక్కి తీసుకోవాలని,ఐసిడిఎస్ ను బలోపేతం చేయాలని,ఫ్రీ ప్రైమరీ విద్యను అంగన్వాడీలకే ఇవ్వాలని,కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు కోరుకున్నరు.తెలంగాణ రాష్ట్రంలో సుమారు 70వేల మంది అంగన్వాడీ టీచర్స్,ఉహెల్పర్స్ గత 50సం॥రాల నుండి పేద ప్రజలకు సేవలందిస్తుఉన్నారన్నారు.వీరంత మహిళలు,బడుగు,బలహీన వర్గాలకు చెందినవారే అత్యధికులున్నారన్నారు.నేటికి వీరికి ఎలాంటి చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.సమస్యల పరిష్కారం కోసం2023 సెప్టెంబర్ 11నాటి నుండి అక్టోబర్ 4వరకు 24రోజులు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులు నిరవధిక సమ్మె చేశారు.ఈ సందర్భంగా గత ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది.అనంతరం వచ్చిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్లకు రూ.18,000/-వేల వేతనం పెంచుతామని,పి.ఎఫ్ సౌకర్యం కల్పిస్తామని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు దాటింది.ఈ కాలంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చింది.అయినా నేటికి వేతనాలు పెంచలేదు.24 రోజుల సమ్మె వేతనాలు,రిటైర్మెంట్ బెనిఫిట్స్,మినీ టీచర్స్ ఎరియర్స్,పి.ఆర్.సి ఎరియర్స్ తదితర డబ్బులు సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉండటం వల్ల అంగన్వాడీ ఉద్యోగులు అనేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారు. ఖాళీ పోస్టుల భర్తీ చేయాలి.కొత్తగా ఇచ్చిన సెల్ఫోన్స్ పని చేయట్లేదు.వీటిని వెంటనే వెనక్కి తీసుకోవాలి.అన్ని యాప్స్ సౌకర్యాలతో 5జి నెట్వర్క్ ఫోన్లు ఇవ్వాలని, ఇంకా అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయన్నారు.వీటన్నింటినీ పరిష్కరించాలని కోరుతున్నాము.పై అంశాలతో పాటు ఫ్రీ ప్రైమరీ పి.ఎం శ్రీ విద్యను అంగన్వాడీ కేంద్రాల్లోనే కొనసాగించడం ద్వారా ఐసిడిఎస్ రక్షణతో పాటు అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు అబ్బోజు రమణ,ఉపాధ్యక్షులు సంకె రవి,మండల నాయకులు గుమస అశోక్,అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకులు విరోనిక, సబితా,సత్యవతి,మహేశ్వారి తదితరులు పాల్గొన్నారు...

## ముత్యంపేట ఫోటోగ్రాఫర్ కుటుంబానికి అండగా నిలిచిన కామారెడ్డి జిల్లా ఫోటోగ్రాఫర్స్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 20 (అఖండ భూమి న్యూస్):** వివిధ మండలాల ఫోటోగ్రాఫర్ల నుంచి రూ.1,13,500 ఆర్థిక సహాయం అందజేత ప్రజావాయిస్ -- దోమకొండ కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బసవరాజు కుటుంబానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఫోటోగ్రాఫర్లు అండగా నిలిచారు. బసవరాజు మరణంతో విషాదంలో ఉన్న కుటుంబాన్ని పరామర్శించిన ఫోటోగ్రాఫర్లు, ఆయనకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఫోటోగ్రాఫర్లు కలిసి బసవరాజు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. మొత్తం రూ.1,13,500 నగదును కుటుంబ సభ్యులకు అందించారు.

మండలాల వారీగా అందించిన సహాయం వివరాలు ఇలా ఉన్నాయి:

దోమకొండ మండల కేంద్రం -- రూ.23,500

మాచారెడ్డి మండలం -- రూ.21,000

సదాశివనగర్ మండలం -- రూ.10,000

బీబీపేట్ మండలం -- రూ.5,000

ఇతర మండలాల ఫోటోగ్రాఫర్ల సహకారంతో కలిపి మొత్తం -- రూ.1,13,500 సహకారం అందించారు. ఈ సందర్భంగా పలువురు ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్ కుటుంబానికి ఎప్పుడూ తమ సహకారం ఉంటుందని తెలిపారు. సహచరుడి కుటుంబానికి తోడుగా నిలవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్థులు మరియు ఫోటోగ్రాఫర్ సంఘ సభ్యులు ఈ సహాయ కార్యక్రమాన్ని అభినందించారు.

## జంగంపల్లి శాకాంబరి రైస్ మిల్లు తనిఖీ చేసిన కలెక్టర్





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 20 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్, జంగంపల్లి గ్రామంలోని శాకంబరి రైస్ మిల్లును బుధవారం సందర్శించి, ధాన్యం కొనుగోలు ,అన్‌లోడింగ్ కార్యకలాపాలను సమీక్షించారు. పరిశీలన సందర్భంగా పీపీసీల వద్ద పెండెన్సీ తగ్గించడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రస్తుత పీక్ ప్రొక్యూర్‌మెంట్ సీజన్ , వర్షాల అవకాశాలను దృష్టిలో ఉంచుకొని, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేసి వాహనాల క్లియరెన్స్‌ను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా హెడ్ ఆఫీస్ నుండి సుమారు 85 శాతం బాయిల్డ్ రైస్ అలొకేషన్ ముందుగానే అందినందుకు మిల్లర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అన్‌లోడింగ్ సామర్థ్యాన్ని పెంచడం మరియు వాహనాల క్లియరెన్స్‌ను వేగవంతం చేయడంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ విక్టర్, , జిల్లా సివిల్ సప్లైస్ అధికారి (డి సి ఎస్ ఓ ), డీఎం సివిల్ సప్లైస్, తహసీల్దార్ డీటీసీఎస్ , తదితరులు పాల్గొన్నారు.

## చండూరులో యోగా 2కె రన్ ప్రారంభం...!

యువతకు క్రీడల ప్రాముఖ్యత

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రారంభమైన క్రీడా మరియు యువజన వారోత్సవాలు







**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 20 (అఖండ భూమి న్యూస్):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న క్రీడా మరియు యువజన వారోత్సవాల కార్యక్రమం సోమవారం నాడు నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు..ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, ఎంఈఓ ఉట్కూరు సుధాకర్ రెడ్డి, ఎంపీడీవో బి. యాదగిరి మరియు మున్సిపల్ కౌన్సిలర్లు హాజరై వారు మాట్లాడుతూ... యువత, విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించి క్రీడల పట్ల అవగాహన పెంచడం మరియు యువతను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు..ఈ కార్యక్రమాన్ని సోమవారం నాడు స్థానిక చండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో స్థానిక ఫిజికల్ డైరెక్టర్లు, చండూరు పట్టణ యూత్ మరియు వాకర్స్, విద్యార్థులు మొదలైన వారితో ధ్యానం, యోగ, చండూరు మెయిన్ రోడ్ వెంట 2కె రన్ నిర్వహించారు..ఈ కార్యక్రమంలో 1వ వార్డు కౌన్సిలర్ తేలుకుంట్ల రాజకుమారి-చంద్రశేఖర్, 4వ వార్డు కౌన్సిలర్ జెల్ల ధనమ్మ-శ్రీనివాసులు, 10వ వార్డు కౌన్సిలర్ కటకం రమేష్, కో-ఆప్షన్ సభ్యులు ఖలీల్, పోలీస్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, పంచాయతి కార్యదర్శులు మొదలైన వారు విచ్చేసి, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది...

## సన్ షైన్ విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే...!

కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం మే 20 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో మండల 2వ, 3వ మరియు 5వ ర్యాంకులు సాధించిన నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక సన్ షైన్ హై స్కూల్ విద్యార్థులను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి హైదరాబాదులోని వారి కార్యాలయానికి ఆహ్వానించి మండల 2వ ర్యాంకు సాధించిన చెరుపల్లి శృతి, మండల 3వ ర్యాంకు సాధించిన చెదురువెల్లి హాసిని, మరియు మండల 5వ ర్యాంక్ సాధించిన రావిరాల వైష్ణవి లను ఘనంగా శాలువాలు కప్పి మెమోంటోలను అందించి ఘనంగా సన్మానించారు..ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు చదువులో అత్యున్నత స్థానాలను పొందాలని తద్వారా జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పించిన పాఠశాలకు మరియు పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని చదువులో ఇదేవిధంగా ముందుకు సాగుతూ మునుగోడు నియోజకవర్గానికి ప్రత్యేక స్థానాన్నీ కల్పించాలని ఆశించారు..ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ...మా సన్ షైన్ పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుంటారని తద్వారా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆశించారు...

# డీ డీ అమౌంట్ డబ్బులు ఇవ్వండి

-నాలుగు నెలలైనా డబ్బులు ఇవ్వరా..?

-ఇతర డిపోలలో ఇచ్చారు-ఆర్మూర్ లో ఎందుకు ఇవ్వరు..?

-ప్రశ్నిస్తున్న ఆర్టీసీ కార్మికులు..





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే 20 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, గత జనవరి లో 28 నుండి ఐదు రోజులపాటు మేడారం జాతరకు డ్యూటీలు చేసిన ఆర్టీసీ డ్రైవర్ కండక్టర్లకు డిడి అమౌంట్ డబ్బులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళితే మేడారం జాతరకు డ్యూటీలు చేసిన డ్రైవర్, కండక్టర్లకు ఇతర బస్సు డిపోలలో డిడి డబ్బులు చెల్లించారని. ఆర్మూర్ బస్సు డిపో సీనియర్ ట్రావెల్ ఇన్స్పెక్టర్ డిడి డబ్బులు చెల్లించడానికి అడ్డుపడుతున్నారని. మేడారం జాతర ముగిసి నాలుగు నెలలు గడుస్తున్న డిడి డబ్బులు ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. కనీసం డే ఆఫ్ ఇవ్వమన్న ఎస్ టి ఐ దురుసుగా మాట్లాడుతున్నారని, కార్మికులపై పెత్తనం చలా ఇస్తున్నారని ఆర్టీసీ కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆమె వ్యవహరించే తీరు ఏమి బాగాలేదని, కార్మికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల పట్ల దురుసుగా ప్రవర్తించడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. గత సంవత్సర కాలం నుండి ఆర్మూర్ ఆర్టీసీ కార్మికులకు ఎస్ టి ఐ ఎన్నో ఇబ్బందులకు గురిచేసిందని, ఇబ్బందులకు గురి చేస్తున్న ఎస్ టి ఐ పై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# అల్లుడికి వెండి చెప్పులు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 20 (అఖండ భూమి న్యూస్):** వెండి ధర ఆకాశాన్నంటుతున్న వేళ.. మహారాష్ట్రకు చెందిన ఓ వ్యక్తి తన అల్లుడి కోసం కిలోన్నర వెండితో ప్రత్యేకంగా రూపొందించిన కొల్హాపురి చెప్పులను కానుకగా అందజేశాడు. ఈ పాదరక్షల కోసం దాదాపు రూ.4 లక్షలకుపైగా ఖర్చుపెట్టారు. కొల్హాపూర్ కు చెందిన ప్రముఖ చర్మకారుడు విక్రాంత్ మాలి దాదాపు ఎనిమిది రోజులు శ్రమించి ఈ ప్రత్యేక చెప్పులను రూపొందించాడు.

# విశాఖలో వైరల్ అవుతున్న గోల్డ్ కలర్ కారు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 20 (అఖండ భూమి న్యూస్):** విశాఖ బీచ్ రోడ్డులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బంగారు వర్ణపు కారు సెల్ఫీలు దిగేందుకు ఆసక్తి కనబరుస్తున్న స్థానికులు కారుకు బంగారపు రంగు వేయించడానికి రూ.1 లక్ష ఖర్చయినట్లు వెల్లడి ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో గత రెండు రోజులుగా ఓ బంగారు వర్ణపు కారు అందరినీ ఆకట్టుకుంటోంది. విశాఖలోని బీచ్ రోడ్డులో నిలిచిన ఈ కారు ప్రత్యేక ఆకర్షణంగా మారింది. బంగారు రంగుతో ఈ కారు మెరుస్తుండటంతో చాలామంది దానిని చూసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కొంతమంది ఈ కారుతో సెల్ఫీలు దిగుతున్నారు. కారు యజమాని ఈ కారుకు బంగారు రంగు వేయించారు. యజమాని రవి మాట్లాడుతూ, తమకు జ్యువెల్లరీ వ్యాపారం ఉందని, అందుకే కారుకు బంగారపు రంగు వేయించినట్లు చెప్పారు. ఈ కారు తెలుగు రంగులో వచ్చిందని, కానీ విశాఖలోనే బంగారపు రంగును వేయించానని చెప్పారు. దీని కోసం రూ.1 లక్ష ఖర్చయిందని, పూర్తవడానికి నెల రోజులు పట్టిందని వెల్లడించారు. బంగారపు రంగు వేయడానికి ప్రత్యేకంగా కారణమేమీ లేదని, సరదాగా వేయించానని అన్నారు. దీనికి ఐదేళ్ల గ్యారెంటీ ఇచ్చినట్లు తెలిపారు.

# టైటిల్ :గంజాయిపై పోలీసుల ఉక్కుపాదం








**బెల్లంపల్లి మే 20 (అఖండ భూమి న్యూస్):** బుధవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని కొత్తబస్టాండ్,టీ షాపులు,పాన్ షాపులు,హోటలల్లో బుధవారం నార్కోటిక్,డాగ్ స్క్వాడ్ టీం లతో వన్ టౌన్ పోలీసుల విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ.శ్రీనివాస్ రావు మాట్లాడుతూ..ఈ మధ్య కాలంలో యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని వన్ టౌన్ సిఐ శ్రీనివాస్ అన్నారు.పిల్లల అలవాట్లు స్నేహితుల విషయంలో వారిని తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, తల్లిదండ్రులకు సూచించారు.బెల్లంపల్లి పట్టణంలో యువకులు సాయంత్రం సమయంలో కొంత పెడదారిన పడుతున్నట్టుగా కనిపిస్తున్నారని,అలాంటి వారిలో ఇకనైనా మార్పువచ్చి సక్రమమైన మార్గంలో నడవాలని సీఐ తెలిపారు.గంజాయి అమ్మిన,కొనుగోలు చేసినా,సేవించినా వారు ఎంతటి వారైన వారిని ఉపేక్షించేది లేదని,అలాంటి వారిపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు.ఈకార్యక్రమంలో నార్కోటిక్, డాగ్ స్క్వాడ్ టీం లతో సహా వన్ టౌన్ సిఐ శ్రీనివాస్ రావు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# సన్నబడాలని ఉందా? ఈ సంప్రదాయ పిండితో బరువు తగ్గడం ఎంత ఈజీనో



శరీర బరువు అదుపులో ఉంచుకోవాలని ఆశించేవారికి శుభవార్త! మన సంప్రదాయ భారతీయ ఆహారంలో ఒక అద్భుతమైన పోషకాహారం ఉంది. అదే సత్తు. కేవలం రుచిలో గొప్పదైన ఈ ఆహారం, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. ప్రొటీన్లు, పీచు పదార్థాలు పుష్కలంగా ఉండే సత్తు, మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచుతూనే బరువును నియంత్రించడంలో ఎలా సాయపడుతుందో ఇప్పుడు చూద్దాం. సత్తు, శనగలు లేదా ఇతర పప్పులను ఎండబెట్టి, వేయించి, మెత్తగా చేసిన పిండి. ఇది ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాల్షియం, మెగ్నీషియం వంటి పోషకాలతో నిండిన సంప్రదాయ భారతీయ సూపర్‌ఫుడ్. బరువు తగ్గాలనుకునేవారికి సత్తు గొప్ప ఎంపిక. ఇది త్వరగా కడుపు నింపుతుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో అనవసరమైన చిరుతిళ్లు తగ్గించుకోవచ్చు, బరువు తగ్గించే ఆహారంలో ఇది ఉత్తమమైనది.

**అధిక ప్రొటీన్:**

సత్తులో ఉండే ప్రొటీన్ కండరాల నిర్మాణానికి సాయపడుతుంది, ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. దీంతో అనవసరంగా తినడం తగ్గుతుంది, బరువు తగ్గడానికి ఇది కీలకం.

**ఫైబర్ పుష్కలం:**

సత్తులో గల ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, కడుపు ఉబ్బరం, మలబద్ధకం నివారిస్తుంది. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ పోషకాలను సరిగా గ్రహిస్తుంది, జీవక్రియ మందగించడం వల్ల వచ్చే బరువు పెరుగుదలను అడ్డుకుంటుంది.

**జీవక్రియను పెంచుతుంది:**

ఐరన్, మెగ్నీషియం, కాల్షియం లాంటి ముఖ్యమైన పోషకాలు సత్తులో ఉంటాయి. ఇవి జీవక్రియ ప్రక్రియలకు మద్దతు ఇస్తాయి. జీవక్రియ పెరిగితే క్యాలరీలు సమర్థంగా ఖర్చవుతాయి, వేగంగా బరువు తగ్గవచ్చు.

**రక్తంలో చక్కెర నియంత్రణ:**

సత్తుకు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ ఉంది. అంటే ఇది శక్తిని నెమ్మదిగా విడుదల చేస్తుంది, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా పెరగడాన్ని, తగ్గడాన్ని నివారిస్తుంది. స్థిరమైన రక్తంలో చక్కెర ఆకలి బాధలను నియంత్రిస్తుంది, ఎక్కువగా తినే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**శరీర శుద్ధికి సాయం:**

సత్తు సహజమైన డిటాక్సిఫైయర్‌గా పనిచేస్తుంది, శరీరం నుండి విష పదార్థాలను బయటకు పంపుతుంది. శుభ్రమైన వ్యవస్థ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, జీవక్రియను పెంచుతుంది, వ్యర్థాలను సమర్థంగా తొలగించడం ద్వారా బరువు తగ్గడానికి సాయపడుతుంది.

**తక్కువ క్యాలరీలతో శక్తి:**

అధిక క్యాలరీల ప్రాసెస్ చేసిన ఆహారాలకు భిన్నంగా, సత్తు సహజమైన శక్తి బూస్టర్. ఇది అనవసరమైన కొవ్వులు, చక్కెరలు లేకుండా నిరంతర శక్తిని అందిస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి వ్యాయామానికి ముందు లేదా తర్వాత ఇది అద్భుతమైన పానీయం.

**బరువు తగ్గడానికి సత్తును ఐదు మార్గాల్లో తినవచ్చు:**

**సత్తు పానీయం:**

రెండు చెంచాల సత్తును ఒక గ్లాసు నీరు, చిటికెడు ఉప్పు, నిమ్మరసం కలుపాలి. ఈ పానీయం తక్కువ క్యాలరీలతో, ప్రొటీన్‌తో నిండి ఉంటుంది, గంటల తరబడి కడుపు నిండుగా ఉంచుతుంది. ఉదయం దీనిని తాగడం వల్ల జీవక్రియ నియంత్రణలో ఉంటుంది, రోజు మొత్తం ఆకలి తగ్గుతుంది.

**సత్తు మజ్జిగ:**

సత్తును మజ్జిగ, జీలకర్ర పొడి, నల్ల ఉప్పుతో కలిపి తాగాలి. ఇది ప్రొటీన్ నిండిన, జీర్ణక్రియకు అనుకూలమైన పానీయం. మజ్జిగ జీర్ణక్రియకు, గట్ ఆరోగ్యానికి సాయపడుతుంది, సత్తు ప్రొటీన్, ఫైబర్ అందిస్తుంది. సత్తు రోటీ లేదా పరాటా: సత్తును గోధుమ పిండితో కలిపి పోషకమైన రోటీ లేదా పరాటా చేయాలి. ఈ కలయిక నిరంతర శక్తిని అందిస్తుంది, ఆకలి బాధలను తగ్గిస్తుంది, ఎక్కువగా తినకుండా చేస్తుంది.


**సత్తు లడ్డూ:**

**సత్తును బెల్లం, కొద్దిగా నెయ్యి కలిపి లడ్డూలు చేయాలి. ఈ ఆరోగ్యకరమైన శక్తి లడ్డూలు తీపి కోరికలను తీరుస్తాయి, బరువు పెరగకుండా చూస్తాయి. చక్కెర చిరుతిళ్లకు ఇది మంచి ప్రత్యామ్నాయం.**

**సత్తు చిల్లా:**

సత్తు, తరిగిన కూరగాయలు, మసాలా దినుసులతో పిండి కలిపి పాన్‌కేక్‌లా కాల్చాలి. ఈ ప్రొటీన్ అధికంగా ఉండే వంటకం తేలికైనది, కడుపు నింపేది. ఇది ముఖ్యమైన పోషకాలను అందిస్తూ క్యాలరీల తీసుకోవడాన్ని నియంత్రిస్తుంది. ఈ వివిధ రూపాల్లో సత్తును రోజువారీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా బరువు తగ్గించవచ్చు, అదే సమయంలో సరైన పోషణను, శక్తిని పొందవచ్చు.

# వంట రుచిని పెంచే ఆరోగ్య నిధి చింతపండు ప్రయోజనాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు







చింతపండును రోజువారీ వంటలలో ఉపయోగిస్తే దాని నుండి మనం అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు. చింతపండులో విటమిన్ సి, విటమిన్ బి, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. చింతపండును రోజూ తినడం ద్వారా, అనేక ప్రాణాంతక వ్యాధుల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు అంటున్నారు నిపుణులు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది. ఫైబర్ అధికంగా ఉండే చింతపండు తీసుకోవడం వల్ల శరీర జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. చింతపండు మంచి ప్రేగు కదలికను ప్రోత్సహిస్తుంది. మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. అధిక బరువు ఉన్నవాళ్లు చింతపండును తీసుకోవడం వల్ల బరువు కంట్రోల్లో ఉంటుంది. ఊబకాయం సమస్యతో బాధపడేవారు చింతపండు తీసుకుంటే మంచిది.

1 / 5

చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు. చింతపండు శరీరం గ్లూకోజ్ వినియోగాన్ని పెంచడమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిలను కూడా నియంత్రిస్తుంది. గుండె సమస్యల్ని పోగొట్టడానికి చింతపండు బాగా పనిచేస్తుంది. చింతపండు చెడు కొలెస్ట్రాల్‌ను కరిగిస్తుంది. చింతపండు తింటే శరీరంలో మంచి కొలెస్ట్రాల్‌ను పెరుగుతుంది. దీంతో గుండె సమస్యలు రావు.




2 / 5

షుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావుషుగర్ ఉన్న వాళ్లు చింతపండు తీసుకుంటే మంచిది. షుగర్ ఉన్న వాళ్ళు చింతపండు తీసుకోవడంతో ఇన్సులిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో రక్తంలో చక్కెర స్థాయిలు కంట్రోల్ అవుతాయి. చింతపండును తీసుకోవడం వల్ల చర్మం హైడ్రేట్‌గా ఉంటుంది. పొడి చర్మం సమస్య దరి చేరదు. చర్మం పగలడం వంటి సమస్యలు రావు.

3 / 5

జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది. జీర్ణక్రియను మెరుగుపరచడానికి చింతపండు అద్భుతంగా పనిచేస్తుంది. చింతపండులో పొటాషియంతో పాటుగా



పాలీఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్ కూడా సమృద్ధిగా ఉంటాయి. చింతపండులో యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ వలన కలిగే నష్టాన్ని తగ్గించగలవు. చింతపండును తీసుకోవడం వల్ల ఆకలి కంట్రోల్ అవుతుంది.

4 / 5

చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది. చింతపండులో యాంటీ ఇన్ఫ్లమెటరీ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపు, మంటను తగ్గించడానికి ఉపయోగపడతాయి. చింతపండు తింటే ఆర్థరైటిస్ లాంటి సమస్యలను కూడా తగ్గుతాయి. చింతపండును తీసుకోవడం వలన రోగ నిరోధకశక్తి కూడా పెరుగుతుంది. వివిధ రకాల అనారోగ్య సమస్యలకు దూరంగా ఉండొచ్చు. ఆరోగ్యం బాగుంటుంది.

# పాలలో లవంగాల పొడి కలిపి తాగితే ఎన్ని లాభాలో తెలుసా..?



ప్రాచీన ఆయుర్వేద శాస్త్రంలో లవంగానికి ప్రత్యేక స్థానం ఉంది. దీని వాసనతో పాటు ఆరోగ్యానికి ఇచ్చే మేలు వల్ల ఇది మన జీవితంలో భాగమైంది. లవంగాలను పొడి చేసి పాలలో కలిపి తాగితే ఇది సాధారణ పానీయంగా కాకుండా శరీరానికి ఎన్నో రకాల లాభాలను అందించే ఔషధంగా మారుతుంది. లవంగాల్లో ప్రోటీన్, ఐరన్, కాల్షియం, కార్బోహైడ్రేట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి తగినంత శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతాయి. పాలతో కలిపిన లవంగాల పొడి ఈ పోషకాలను శరీరానికి త్వరగా అందజేసే శక్తిని కలిగి ఉంటుంది. లవంగాన్ని పాలలో కలిపినప్పుడు.. అందులో కార్మినేటివ్, స్టిమ్యులెంట్ లక్షణాలు బలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని రక్తప్రసరణను మెరుగుపరచడమే కాకుండా.. రక్తపోటును కూడా నియంత్రించడంలో సహాయపడతాయి. అధిక బీపీ సమస్య ఉన్నవారు ఈ పానీయం రోజూ తాగితే క్రమంగా ఆ సమస్యలో ఉపశమనం కనిపించవచ్చు. ఏకధాటిగా పని చేసి అలసటకు లోనయ్యే వారు లేదా శారీరక శక్తి తగ్గినట్లు అనిపిస్తే లవంగాల పొడి కలిపిన పాలు తాగడం వల్ల తక్షణ శక్తిని అందుకోవచ్చు. ఈ మిశ్రమం శరీరంలోని బద్ధకాన్ని పోగొట్టి చురుకుదనాన్ని పెంపొందించగలదు. ముఖ్యంగా ఉదయాన్నే లేదా రాత్రి నిద్రకు ముందు తాగితే మంచి ఫలితం కనిపిస్తుంది. లవంగాల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు, మెటబాలిజాన్ని వేగంగా నడిపించే గుణాలు.. శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గించడంలో సహాయపడతాయి. ఫలితంగా బరువు తగ్గాలనుకునే వారికి ఇది సహాయకారిగా మారుతుంది. ఆహారం సరైన రీతిలో జీర్ణమవడానికి ఇది దోహదం చేస్తుంది. పేగుల వ్యవస్థను శుభ్రపరచడం, హానికరమైన బ్యాక్టీరియా చేరకుండా చూడడం లవంగాల ముఖ్యమైన లక్షణాల్లో ఒకటి. పాలతో కలిపిన లవంగాల పొడి మిశ్రమం గ్యాస్ సమస్యలు, కడుపులో గందరగోళాలు, మలబద్ధకం వంటి సమస్యలను తగ్గించగలదు. దీని వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా పనిచేస్తుంది. ఇంకా లవంగ పాలను నిత్యం తాగడం వల్ల ఎముకలు, దంతాలు బలంగా మారతాయి. ముఖ్యంగా వయస్సుతో వచ్చే ఎముకల బలహీనత, బోలు ఎముకల వ్యాధిని తగ్గించడంలో ఇది సహాయపడుతుంది. ఇందులోని కాల్షియం, ఫాస్పరస్, మాంగనీస్ వంటి ఖనిజాలు ఎముకల పటుత్వాన్ని పెంపొందిస్తాయి. సాధారణంగా మనం లవంగాన్ని వంటలలో రుచి కోసం ఉపయోగిస్తుంటాము. కానీ దీన్ని పొడిగా తయారు చేసి పాలలో కలిపి తీసుకోవడం వల్ల శరీరానికి చాలా విలువైన ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. ఇది సహజసిద్ధమైన రోగనిరోధక శక్తిని పెంచే ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. అందువల్ల ఈ డ్రింక్ రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకుంటే శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే అధిక మోతాదులో తీసుకోకూడదు. మితంగా మాత్రమే తీసుకోవాలి.

